

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



వ్యూహం చిత్ర బృందం,

## రామ్‌గోపాల్‌వర్మకు లీగల్ నోటీసులు

- నిబంధనలకు విరుద్ధంగా నిధులు
- ఫైబర్‌నెట్ నుంచి రూ.1.2 కోట్ల లబ్ధి

2

# వర్షాలపై అప్రమత్తం



- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉత్తరాంధ్రలో వర్షాలపై సమీక్ష
- రైతులకు అండగా ఉండాలి
- పంటనష్టానికి సత్వరం సాయం అందించాలి

2

## రాష్ట్రానికే గర్వకారణం

- స్కేటర్ జెస్సీరాజ్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

2

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రుల కమిటీ

2



సీఎం చంద్రబాబు విజన్‌తో..

## అభివృద్ధి పరుగులు

- నారా భువనేశ్వరి ఉద్ఘాటన
- రామకుప్పం మండలంలో విస్తృత పర్యటన
- మహిళలతో ముఖాముఖి, కస్తూర్బా విద్యార్థినులతో సహపంక్తి భోజనం

4

## అతివలకు ఆకాశమే హద్దు



*మగవాళ్లదేముంది... ఉద్యోగం చేయడం, ఇంటికొచ్చి భార్య వండింది తిని కూర్చోవడమే కదా.. చాలామంది చేసే పని ఇదేకదా... ఆడవాళ్లు అలా కాదు... ఒంటి చేత్తో ఏకకాలంలో పది పనులు చక్కబెట్టగలరు. మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే ఇంటి బాధ్యతలు అలవోకగా నిర్వర్తిస్తున్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదు.*

- అవకాశమిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- ఆడవాళ్లు ఎందులోనూ మగవారికి తీసిపోరు
- ఒంటి చేత్తో పది పనులు చక్కబెట్టగల శక్తిపరులు
- మహిళలకు ఆర్థిక స్వావలంబన అవసరం
- మహిళలు డబ్బు కోసం ఒకరిపై ఆధారపడకూడదు
- అందుకే సీఎం చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థ తెచ్చారు
- మహిళల స్థితిగతులను డ్వాక్రా ముందూ, తరువాతగా చూడాలి
- 3వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి ఉత్తేజ భరిత ప్రసంగం

>>3లో

## పురాతన బావి పునరుద్ధరణ

- మంత్రి లోకేష్ పిలుపుతో కదిలిన గువ్వలకుంట గ్రామస్థులు
- చేయిచేయి కలిపి చెత్త, చెదారం తొలగించి బావికి పూర్వవైభవం



## గల్ఫ్‌లో చిక్కుకున్న మరో మహిళకు మంత్రి లోకేష్ అండ

- మంత్రి చొరవతో స్వస్థలానికి చేరుకున్న షేక్ మున్నీ
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

2



5 శాతం జీఎస్టీ స్లాబ్ మించిన వస్తువులపై

## 1 శాతం ఏపీ ఫ్లడ్ సెస్

- జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల
- కీలక రంగాల్లో మార్పుచేర్పులపై పలు సూచనలు
- మంత్రి వర్గ ఉపసంఘం పరిశీలనకు పంపాలని కౌన్సిల్ నిర్ణయం

7

## జగన్ పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ నిర్వీర్యం

- ఐదేళ్లూ ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదు
- నీటి సంఘాల్లో టీడీపీ గెలుపు..వైసీపీకి చెంపపెట్టు
- మద్దతుగా నిలిచిన రైతులందరికీ ధన్యవాదాలు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

6



## డోలీ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యం

- రోడ్ల నిర్మాణంతోనే అది సాధ్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటన
- నిధుల కొరత ఉన్నా అడవి బిడ్డలకు అండగా నిలుస్తున్నాం
- రాజకీయాలకు అతీతంగా గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యం
- పర్యాటకం ద్వారా గిరిజన ప్రాంతాల యువతకు ఉపాధి
- విదేశాలకు వెళ్లే బదులు సినిమా పరిశ్రమ ఇక్కడే షూటింగ్‌లు చేసుకోవచ్చు
- ఏజెన్సీని గంజాయి రహితంగా తీర్చిదిద్దుదాం
- అల్లూరి జిల్లాలో రూ.105.33 కోట్లతో రహదారుల నిర్మాణం
- అనంతగిరి మండలం బల్లగరువులో రోడ్ల పనులకు పవన్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

5



## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

- స్కూళ్లు, కాలేజీలలో డ్రగ్స్ కల్చర్ తెచ్చారు
- విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు
- నేడు లోకేష్ కృషితో విద్యారంగం అభివృద్ధి
- మాజీ మంత్రి పీతల సుజాత

9

## బెదిరించి రూ.24 లక్షలు తీసుకున్నారు

- వైసీపీ నేత గోపిరెడ్డి అనుచరుల నిర్వాకం
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి మొర
- హౌసింగ్ బిల్లులు, భూ సమస్యలపై వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి పార్థసారథి, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పీలా

6

## అమరావతిపై విష ప్రచారమా.. ఖబడ్దార్..

- కూటమి ప్రభుత్వ విజయాలను ఓర్వలేకే అక్కసు
- సాక్షి పత్రిక ఒళ్లు దగ్గర పెట్టుకుని రాయాలి
- ఉపాధి కల్పన, సంపద సృష్టికి కేంద్రం అమరావతి
- ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు

8

చైతన్యరథం

# వర్షాలపై అప్రమత్తం

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- ఉత్తరాంధ్రలో వర్షాలపై సమీక్ష
- రైతులకు అండగా ఉండాలి
- పంటనష్టానికి సత్వరం సాయం అందించాలి

అమరావతి (చైతన్యరథం): వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రైతులకు ముందుగానే తగు సూచనలు ఇచ్చి పంట నష్టాన్ని తగ్గించాలన్నారు. అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు శనివారం సమీక్షించారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు.. స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు సీఎంకు వివరించారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని....వర్షాల అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి రైతులకు సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరేలా చూడాలని సూచించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### రాష్ట్రానికి వర్షసూచన

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రానికి విశాఖకు అగ్నేయంగా 430 కిలోమీటర్లు దూరంలో ఇది కేంద్రకృతమై ఉంది. చెన్నైకు ఈశాన్యంగా 480 కిలో మీటర్లు, ఒడిశాలోని గోపాల్ పూర్‌కు దక్షిణంగా 590 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృత మైందని వాతావరణశాఖ తెలిపింది. రాగల 12 గంటలపాటు ఇది తూర్పు ఈశాన్యం దిశగా కదులుతూ వాయుగుండంగా కొనసాగే అవకాశం ఉంది. ఆ తదుపరి క్రమంగా సముద్రంలోనే బల హీనపడే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది.




## రాష్ట్రానికే గర్వకారణం

- స్కేటర్ జెస్సీరాజ్‌కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

అమరావతి(చైతన్యరథం):మంగళగిరికి చెందిన స్కేటర్ మాత్రపు జెస్సీరాజ్ 2025 సంవత్సరానికి ప్రధానమంత్రి జాతీయ బాలల పురస్కారానికి ఎంపిక కావటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. ఈ పురస్కారం క్రీడారంగంలో ఆమె సాధించిన అద్భుత ప్రతిభకు దక్కిన గౌరవం అని ప్రశంసించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అందుకోవటం రాష్ట్రానికే గర్వకారణమ న్నారు. తొమ్మిదేళ్లకే క్రీడా ప్రయాణాన్ని ప్రారంభించిన జెస్సీరాజ్‌కు క్రీడల పట్ల ఉన్న అంకిత భావమే రాష్ట్రానికి ఈ గౌరవాన్ని తెచ్చిందని అభినందిం చారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ఆమె స్ఫూర్తిని ఇచ్చిందని కొనియాడారు. 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో ఆమె రజత పతకాన్ని సాధించిన విషయాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రుల కమిటీ

అమరావతి: మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మంత్రుల కమిటీని ఏర్పాటు చేస్తూ శనివారం ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో హెూం మంత్రి అనిత, గిరిజన, మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభ్యులుగా ఈ కమిటీ ఏర్పాటైంది. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు.

## కొర్రపాడు ఎంపీపీ స్కూలు సమస్యలకు శాశ్వత పరిష్కారం: మంత్రి లోకేష్

అమరావతి (చైతన్యరథం): కడప జిల్లా ముద్దనూరు మండలం కొర్రపాడు గ్రామంలోని ఎంపీపీ స్కూలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా రేకుల షెడ్డులో నడుస్తున్న ఆ పాఠశాలలో వర్షం కారణంగా విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్న విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే షెడ్డు మరమ్మతులు సత్వరం చేపట్టాల్సిందిగా స్థానిక అధికారులను ఆదేశించానన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా పునాదుల్లో నిలిచిపోయిన స్కూలు భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని, కొర్రపాడు స్కూలు చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## పురాతన బావి పునరుద్ధరణ

- మంత్రి లోకేష్ పిలుపుతో కదిలిన గువ్వలకుంట గ్రామస్థులు
- చేయిచేయి కలిపి చెత్త, చెదారం తొలగించి బావికి పూర్వవైభవం
- సాంస్కృతిక వారసత్వాన్ని, చారిత్రక సంపదను పరిరక్షించుకోవాలన్న మంత్రి పిలుపునకు స్పందన

అమరావతి (చైతన్యరథం): మన సాంస్కృతిక వారసత్వాన్ని, చారిత్రక సంపదను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపుతో ఆ గ్రామస్థులంతా కదిలారు. చేయిచేయి కలిపి చెత్త, చెదారంతో నిండిన పురాతన బావిని పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకువచ్చారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం గువ్వలకుంట గ్రామంలో పురాతన కాలం నాటి దిగుడుబావి ఉంది. అద్భుతమైన శిల్పకళతో ఒకప్పుడు దేదీప్యమానంగా వెలుగొందిన బావి నేడు చెత్త, చెదారంతో నిండిపోయింది. దారుణమైన దుస్థితిలో ఉన్న పురాతన బావిని చూసిన వారికి ఎవరికైనా బాధ కలుగుతుంది. బావి దుస్థితిపై వీడియోను ఓ వ్యక్తి ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు తెలియజేయడంతో ఆయన సత్వరమే స్పందించారు. ప్రాచీన కట్టడాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, బావిని పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకువస్తామని, భవిష్యత్‌లోనూ సంరక్షిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి స్పందనతో సమష్టిగా తరలివచ్చిన గ్రామస్థులు చేయిచేయి కలిపి బావిలో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించారు. పురాతన బావికి పూర్వవైభవం తీసుకువచ్చారు. ప్రాచీన శిల్పకళ సంరక్షణ పట్ల మంత్రి లోకేష్ చొరవను ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.

## కొల్లు రవీంద్రకు పల్లా పరామర్శ

మచిలీపట్నం(చైతన్యరథం): ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు వెంకటరమణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. శనివారం ఆయన దశదిన కర్మ జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మచిలీపట్నంలోని ఆయన నివాసానికి వెళ్లి కొల్లు రవీంద్రతో పాటు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకటరమణ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంచి మనసున్న వ్యక్తి వెంకటరమణ హఠాన్మరణం బాధాకరమన్నారు.



## రామ్‌గోపాల్‌వర్మకు లీగల్ నోటీసులు

అమరావతి(చైతన్యరథం): దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ సార్వత్రిక ఎన్నికలకు ముందు తీసిన 'వ్యూహం' సినిమా ప్రదర్శనకు ప్రభుత్వం నుంచి నిబంధనలకు విరు ద్ధంగా నిధులు పొందడంపై చిత్ర బృందంతో పాటు వర్మకు లీగల్ నోటీసులు ఇచ్చిన ట్లు ఫైబర్‌నెట్ చైర్మన్ జీ.వి.రెడ్డి తెలిపారు. వ్యూహం సినిమా ప్రదర్శనకు వ్యూస్ ప్రకారం డబ్బులు చెల్లించేలా గత ప్రభుత్వంలో ఒప్పందం చేసుకున్నారని వివరించా రు. ఫైబర్‌నెట్ ద్వారా రూ.2.15 కోట్లకు అగ్రిమెంట్ చేసుకుని రూ.1.15 కోట్లు పొందారని తెలిపారు. సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయని తెలిపారు. ఈ లెక్కన ఒక్కో వ్యూస్‌కు రూ.11 వేలు చొప్పున చెల్లించినట్లు అయిందని వివరించారు. దీనిపై వివరణ కోరుతూ లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## గల్ఫ్ లో చిక్కుకున్న మరో మహిళకు మంత్రి లోకేష్ అండ

- మంత్రి చొరవతో స్వస్థలానికి చేరుకున్న షేక్ మున్నీ
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

అమరావతి (చైతన్యరథం): బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మరో మహిళకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. ఆయన చొరవతో షేక్ మున్నీ అనే మహిళ స్వస్థలానికి చేరుకున్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన షేక్ మున్నీ ఉపాధి కోసం కువైట్ వెళ్లారు. అయితే అక్కడకు చేరుకున్న తర్వాత ఆమెను యజమాని తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. యజమాని పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌కు షేక్ మున్నీ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి.. తన టీం ద్వారా షేక్ మున్నీని క్షేమంగా రాష్ట్రానికి తిరిగి తీసుకువచ్చి ఆమె కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. తమ సమస్యను ఎక్స్ ద్వారా తెలిపిన వెంటనే స్పందించి.. మంత్రి లోకేష్ చేసిన సాయం పట్ల బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్‌కు సీఎం చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం చంద్రబాబు పోస్టు చేశారు.

చైతన్యరథం

# అతివలకు ఆకాశమే హద్దు

- అవకాశమిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- ఆడవాళ్లు ఎందులోనూ మగవారికి తీసిపోరు
- ఒంటి చేత్తో పది పనులు చక్కబెట్టగల శక్తిపరులు
- మహిళలకు ఆర్థిక స్వావలంబన అవసరం
- మహిళలు డబ్బు కోసం ఒకరిపై ఆధారపడకూడదు
- అందుకే సీఎం చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థ తెచ్చారు
- మహిళల స్థితిగతులను డ్వాక్రా ముందూ, తరువాతగా చూడాలి
- 3వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి ఉత్తేజ భరిత ప్రసంగం



కుప్పం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మూడవ రోజు కుప్పం పర్యటన మహిళల్లో ఉత్సాహం నింపేలా ఉత్తేజ భరితంగా సాగింది. మహిళల శక్తి సామర్థ్యాలను అత్యద్భుతంగా వివరించారు. ఆమె మాట్లాడుతున్నంత సేపు మహిళలే కాదు, మగవారు కూడా మంత్ర ముగ్ధులై విన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం శాంతిపురం మండలం మొరసనపల్లిలో పర్యటించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. తాను ముఖ్యమంత్రి సతీమణిలా కాకుండా తన తోబుట్టువులతోనూ, తోటి పెద్దలతోనూ ముచ్చట్లాడినట్లు మాట్లాడుతూ వినాలనే శ్రద్ధ కలిగించారు. అవకాశాలు ఇవ్వాలే కానీ ఆడవారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. మహిళలు ఎప్పుడూ తమను తాము తక్కువ చేసుకోకూడదన్నారు. మహిళలను డ్వాక్రాకు ముందు తర్వాతగా చూడాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు కోరుకుంటూ ఉంటారని చెప్పారు. మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదన్నారు. వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు డ్వాక్రా సంఘాలు స్థాపించారన్నారు. డ్వాక్రా ఏర్పాటుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఒకప్పుడు వందా, రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రా వ్యవస్థతోనే సాధ్యమయిందన్నారు. తన భర్తను అక్రమ కేసుతో అన్యాయంగా జైల్లో పెట్టినప్పుడు తన వెంట మహిళా లోకమంతా నడుం బిగించి నడిచిందన్నారు. రాష్ట్రమంతటా మహిళలు పెద్దఎత్తున బయటకు వచ్చి సంఘీభావం తెలిపారన్నారు. తనకు హెరిటేజ్ బాధ్యతలు అప్పగించి పారిశ్రామికవేత్తను చేసింది చంద్రబాబు చొరవేనని భువనేశ్వరి వివరించారు. ఇవాళ వేలమందికి ఉపాధి కల్పిస్తున్నానంటే అందుకు ఆయన ప్రోత్సాహమే కారణమని భువనేశ్వరి వివరించారు.

## కుప్పంలో అభివృద్ధి పరుగులు

కుప్పం నియోజకవర్గంలో మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు అనేక కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. శాంతిపురంలో పెద్ద కంపెనీ రానున్నదని దాని వల్ల మహిళలకు ఉపాధి లభిస్తుందని వివరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మీకు ఎటువంటి సాయం కావాలన్నా అడగండి. మహిళలకు చేయి అందించి పైకి తెచ్చేందుకు మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## గ్రామస్తుల మధ్య నారా బ్రాహ్మణి పుట్టిన రోజు

మంత్రి లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పుట్టినరోజు సందర్భంగా శనివారం గ్రామస్థుల సమక్షంలో భువనేశ్వరి కేక్ కట్ చేశారు. చెక్కతో తయారుచేసిన సీఎం చంద్రబాబు, దేవాన్ష్, భువనేశ్వరి ఫోటో ఫ్రేమ్‌ను గ్రామస్థులు బహూకరించారు.

**బెంగుళూరు టీడీపీ ఫౌండర్ కనకమేడల వీరాంజనేయులు లక్ష రూపాయలు చెల్లించి నారా భువనేశ్వరి చేతుల మీదుగా టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.**













చైతన్యరథం

# సీఎం చంద్రబాబు విజన్‌తో..

# అభివృద్ధి పరుగులు

- నారా భువనేశ్వరి ఉద్ఘాటన
- పరిశ్రమల స్థాపన, ఉపాధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందడుగు
- పరిశ్రమల రాకతో స్థానికులకు ఉద్యోగావకాశాలు
- మహిళలు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని దూసుకెళ్లాలి
- రామకుప్పం మండలంలో విస్తృత పర్యటన
- మహిళలతో ముఖాముఖి, కస్తూర్బా విద్యార్థినులతో సహపంక్తి భోజనం



కుప్పం/రామకుప్పం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో కుప్పంలో అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయమని ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉద్ఘాటించారు. గత  ఐదేళ్ల పాలనలో ఛిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే సామర్థ్యం చంద్రబాబుకి మాత్రమే ఉందని విశ్వసించి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. 3వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా శనివారం రామకుప్పం మండలంలో భువనేశ్వరి విస్తృతంగా పర్యటించారు.

మొద్దులవంక గ్రామం, గాంధీనగర్‌లో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. దారిపొడవునా పూలు పరిచి, డప్పు వాయిద్యాలు, జానపద గీతాలతో గ్రామస్థులు, టీడీపీ కార్యకర్తలు భువనేశ్వరికి స్వాగతం పలికారు. అనంతరం విజలాపురంలోని కస్తూర్బా పాఠశాలను భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## కుప్పం అభివృద్ధి మా ధ్యేయం

ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారని తెలిపారు. నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటారు. గత పాలకులు ఐదేళ్లుగా కుప్పంలో అభివృద్ధి అనే మాట వినపడకుండా చేశారు. మీరు చంద్రబాబుని గెలుపించుకుని అభివృద్ధికి బాటలు వేసుకున్నారు. రాబోయే ఐదేళ్లలో అభివృద్ధిలో కుప్పం దేశానికే ఆదర్శంగా నిలవబోతోందని భువనేశ్వరి ధీమా వ్యక్తం చేశారు.

## కుప్పం ప్రజల బాధ్యత మాది

చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రాన్ని ఆయన చేతుల్లో పెట్టారు. ఆయనపై మీరు పెట్టిన నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతారు. ఆయన ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ ఉంటారు. ఆయనకు కుటుంబం అంటే ప్రజలే . కుప్పంను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజ్ నిర్మాణం కోసం రూ.110 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం, గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం ఒక కోటి 40 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కుప్పం మున్సిపాలిటీలో సుమారు వెయ్యి లైట్లు కొనుగోలు చేసి వీధి దీపాలను అమర్చారు. పేదల ఆకలి తీర్చేందుకు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జూలై నాటికి హంద్రీనీవా పూర్తయితే అందరికీ నీటి కష్టాలు తీరుతాయని భువనేశ్వరి తెలిపారు.

## మహిళలకు ఆర్థిక చేయూత

మహిళలు తమకు అందివచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడాలని చంద్రబాబు ఎప్పుడూ కోరుకుంటారు. డ్వాక్రా సంఘాలు స్థాపించి మహిళల జీవితాల్లో చంద్రబాబు వెలుగులు నింపారు. కుప్పంలో ఎలీవ్ ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల మహిళలకు ఉపాధి లభించడంతో పాటు వారే మరో నలుగురికి ఉపాధి కల్పించే పరిస్థితులు వస్తాయి. కుప్పం పరిసరాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రాబోతున్నాయి. కుప్పంలో పరిశ్రమల రాకతో వలసలు శాశ్వతంగా ఆగిపోతాయని భువనేశ్వరి అన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం

కుప్పం ప్రజలు చంద్రబాబుని 8 సార్లు గెలిపించి మీ అక్కున చేర్చుకున్నారు. మీకు ఎంతచేసినా తక్కువే. పేదలకు ఇళ్లు నిర్మిస్తాం. డ్రైనేజ్, తాగునీటి సమస్యలు తీరుస్తాం. బీసీ, మైనారిటీ వర్గాలకు కమ్యూనిటీ హాల్ నిర్మించబోతున్నాం. ద్రవిడ యూనిర్సవిటీలో జీతాలు అందక రెండేళ్లుగా సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ఇందుకోసం రూ. 2.8 కోట్ల పెండింగ్  నిధులు త్వరలో విడుదల చేస్తాము. కుప్పంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

## కస్తూర్బా విద్యార్థినులతో సహపంక్తి భోజనం

రామకుప్పం మండలం విజలాపురంలోని కస్తూర్బా విద్యాలయాన్ని భువనేశ్వరి సందర్శించి, విద్యార్థినులతో ముచ్చటించారు. బాగా చదువుకుని ప్రయోజకులై తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు కంపెనీలు నడిపే స్థాయికి ఎదగాలన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యాచారాలు తగ్గాయని,గంజాయి రక్కసిపై ఉక్కుపాదం మోపేందుకు చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. స్కూల్‌లో అభివృద్ధి పనులపై వినతిపత్రం తీసుకున్నారు.











# డోలీ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యం

- రోడ్ల నిర్మాణంతోనే అది సాధ్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటన
- నిధుల కొరత ఉన్నా అడవి బిడ్డలకు అండగా నిలుస్తున్నాం
- ఏజెన్సీ అభివృద్ధిని పట్టించుకోని గత పాలకులు
- రాజకీయాలకు అతీతంగా గిరిజన సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- పర్యాటకం ద్వారా గిరిజన ప్రాంతాల యువతకు ఉపాధి
- విదేశాలకు వెళ్లే బదులు సినిమా పరిశ్రమ ఇక్కడే షూటింగ్‌లు చేసుకోవచ్చు
- ఏజెన్సీని గంజాయి రహితంగా తీర్చిదిద్దుదాం
- అల్లూరి జిల్లాలో రూ.105.33 కోట్లతో రహదారుల నిర్మాణం
- అనంతగిరి మండలం బల్లగరువులో రోడ్ల పనులకు పవన్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



అనంతగిరి (చైతన్యరథం): డోలీ రహిత గిరిజన గ్రామాలే లక్ష్యంగా ఏజెన్సీ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. నిధుల కొరత ఉన్నప్పటికీ అడవి బిడ్డలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. గత ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్పటికీ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చేప డుతున్నామన్నారు. శనివారం అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరిమండలం బల్లగరువు గ్రామంలో జిల్లా పరిధిలో రూ.105 కోట్లతో ఏజెన్సీ ప్రాంతంలో 100 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకా ల ఆవిష్కరణ, రూ.23 కోట్లతో నిర్మించిన 32 కిలో మీటర్ల రోడ్లకు ప్రారంభోత్సవాలు చేసే కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ పాల్గొన్నారు. అనంతగిరి మండల పరిధిలోని గుమ్మంతి, బల్లగరువు మధ్య రూ. 5.5 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, నిర్మాణం చేపట్టనున్న మార్గం ద్వారా సుమారు 3 కిలో మీటర్లు కొండపైకి వెళ్లి అక్కడ గిరిజనులతో మాట్లాడా రు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు.

అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అడవి బిడ్డలు ప్రకృతి పరిరక్షకులు.. వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.. ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో గిరిజనుల సంరక్షణతోపాటు ఆదివాసీ ప్రాంతా ల్లో సౌకర్యాల కల్పన, ఉన్నచోటే వారికి ఉపాధి అవ కాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తు న్నామని తెలిపారు. అందులో భాగంగా మొదటగా రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రధానంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో డోలీ మోతలు తప్పించాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నా రు. అందుకోసమే ఆర్థికంగా భారమైనప్పటికీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

## కేంద్ర, రాష్ట్ర పథకాలతో గిరిజనాభివృద్ధి

గిరిజన ప్రాంతాల్లో రోడ్లతోపాటు ఆరోగ్య సౌకర్యా లు, తాగునీటి వసతి ఏర్పాటు చేయాల్సి ఉంది. బడ్జెట్ పరమైన ఇబ్బందులు ఉన్నా మొదటి విడతగా ఏజెన్సీ లో రూ.105.33 కోట్ల మేర ఖర్చు చేసి రహదారుల నిర్మాణం చేపట్టాం. అందులో నరేగా నిధుల నుంచి రూ. 72.20 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 33.13 కోట్లు ఖర్చు చేస్తున్నాం. మొత్తం దీనివల్ల 72 గ్రామాల్లో 4369 మంది గిరిజనులు లబ్ధి పొందుతారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుమ్మంతి, బల్లగరువు మధ్య రూ. 5.5 కోట్ల నిధులతో నిర్మించతలపెట్టిన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశాం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా అడిగిన వెటనే 24 గిరిజన గ్రామ పంచాయతీలను అనుసంధానించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 49 కోట్ల నిధులు మంజూరు చేశారు. వీటితో పాటు ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వన్ ధన్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు కొన్ని ఉన్నాయి. ఈ పథకాలను కొన్ని తెగలకు ప్రత్యేకంగా అమలు చేయవచ్చు. మనసున్న చోట మార్గం ఉంటుంది. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద గిరిజన గ్రామాల్లో వంద మంది కంటే ఎక్కువ జనాభా ఉండే ప్రాంతాల్లో సులభంగా రోడ్లు వేసుకునేందుకు కేంద్రం తగిన సహాయం చేస్తోంది. ఇది గతంలో 250 కంటే ఎక్కువ జనాభా ఉండే ప్రాంతాల్లో మాత్రమే అమలయ్యేది. కేంద్ర, రాష్ట్ర పథకాలను ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్‌ను డోలీ మోత రహిత ఆంధ్రప్రదేశ్‌గా ఆవిష్కరించవచ్చు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి అవకాశం ఉన్న కేంద్ర, రాష్ట్ర పథకాలను కలిపి ముందుకు తీసుకువెళ్తున్నాం. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ రహదారి ద్వారా వందల మంది గిరిజన జనాభాకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం ఓట్ల కోసం కాదు ప్రజల బాగు కోసం పని చేస్తుంది. మేము ఓట్ల కోసం కాదు.. ప్రజల కోసం పని చేయడానికే ఉన్నామని పవన్ స్పష్టం చేశారు.

## పర్యాటక అభివృదితో గిరిజన ఉపాధి కల్పన

ఇక్కడ అటవీ ప్రాంతంలో ఒక్కో గూడెంలో 20 ఇళ్లు మాత్రమే ఉన్నాయి. వారి అనుమతితో రెండు హెూమ్ స్టేలు నిర్మిస్తే పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. గ్రామానికి కూడా లబ్ధి కలుగుతుంది. దీని ద్వారా ఉపాధి మార్గాలు వస్తాయి. అది జీవన శైలిని పెంచుతుంది. దీని కోసం పర్యాటకులను ఆకర్షించడం, క్రమశిక్షణగా ముందుకు వెళ్లడం, ప్రణాళికతో సౌకర్యాల కల్పన అనేవి ముఖ్యం. దీన్ని యువత అర్థం చేసుకోవాలి. దీనివల్ల పర్యాటకం పెరగడంతో పాటు గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సులభమవుతుంది. నేను ఇక్కడ రూ.1500 పెట్టి కొన్ని ఉత్పత్తులు కొన్నాను. అలాగే ఇక్కడికి వచ్చేవారు కూడా గిరిజన ఉత్పత్తులకు ప్రచారకర్తలుగా మారతారు. సినీ పరిశ్రమ కూడా ఎక్కడో విదేశాలకు వెళ్లే బదులు ఏజెన్సీ ప్రాంతాన్ని షూటింగులకు ఎంచుకుంటే ఇక్కడ స్థానిక యువతకు ఉపాధి దొరుకుతుందని పవన్ వివరించారు.

## గంజాయిని నిర్మూలిద్దాం

గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కోసం రూ. 500 కోట్లు ఖర్చు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రం అరకొర పనులతో సరిపెట్టారు. మొదటి నుంచి నా సిద్ధాంతం ఒకటే.. ప్రజలు ఓట్లు వేసినా వేయకున్నా వారి సమస్యలు తీర్చడం మా బాధ్యత అనుకుంటాను. ఈ ప్రాంతంలో ప్రజలు గత ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేశారు. ఐదేళ్లలో ఏమీ చేయకున్నా మళ్లీ ఆ పార్టీకే ఓటు వేశారు. ప్రజలు ఎవరికి ఓటు వేసినా ప్రజలు బాగుండాలన్న ఉద్దేశంతో మేము ఇక్కడ పనులు చేపట్టాం. ఈ గ్రామాల్లో నీటి నిల్వ కోసం కొత్త మార్గాలు వెతకాలి, సరికొత్త సాంకేతికత సహకారంతో నీటిని ఒడిసి పట్టాల్సిన అవసరం ఉంది. ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో లేదు. గ్రామాలను అనుసంధానించే రోడ్లు లేవు. జూనియర్ కాలేజీ లేదు. ఈ సమస్యలన్ని ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారు. అన్నింటికీ పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం. కొన్ని గిరిజన ప్రాంతాల్లో గ్రామ దేవతలకు గంజాయి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తోంది. అందువల్ల ఈ ప్రాంతంలో గంజాయి ఎక్కడ పడితే అక్కడ తేలిగ్గా దొరుకుతుంది. దాన్ని వ్యాపారంగా మార్చే మాఫియాలు తయారవటంతో శాంతి భద్రతల సమస్యలు వచ్చాయి. గంజాయి నిర్మూలన కోసం తొలుత ఇక్కడ యువతలో అవగాహన కల్పించాలి. దీంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపడం ద్వారా గంజాయికి చెక్ పెట్టవచ్చు. ఆ దిశగా ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తామని పవన్ చెప్పారు.

## మార్పు కోరుకున్నారు...
## 6 నెలల్లో రోడ్లు వచ్చాయి

గత ఎన్నికల్లో రాష్ట్రంలోని యువత బలంగా మార్పు కోరుకున్నారు. కూటమికి అండగా బలంగా నిలబడ్డారు. దాని ఫలితమే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో 6 నెలల్లోనే రోడ్లు వస్తున్నాయి. ముఖ్యమంత్రి, నేను - గిరిజన స్థితిగతులు, వారి ఆదాయం, ఆరోగ్యం, రోడ్లు ఇతర సౌకర్యాల గురించి చర్చించుకున్నాం. దీని మొత్తానికి రూ. 2,569 కోట్లు ఖర్చు అవుతుందని నేను ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెప్పిన వెంటనే ఆయన మరో మాట లేకుండా దశల వారీగా గిరిజన గ్రామాల్లో సమస్యలు తీరుద్దామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా మొదటగా ఏడాదికి రూ. 350 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళిక రూపొందించాం. కేంద్రం సహకారం కూడా తీసుకొని గిరిజన గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు నింపుతామని పవన్ చెప్పారు.

## డీజీపీ వద్దన్నా మీ కోసం వచ్చాను

గిరిజన ఏజెన్సీ ప్రాంతాలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా.. నా పర్యటన వాయిదా వేసుకోవాలని డీజీపీ సూచించినా నేను మీ కోసం వచ్చాను. మంచి చేసే వారికి ఆపద రాదు. నేను అదే నమ్ముతాను. రాష్ట్రం, దేశం బాగుండాలని బలంగా ఆకాంక్షిస్తున్నాను. మీకు ఎలాంటి సమస్య ఉన్నా నాతో చెప్పండి. దానిని తీర్చేందుకు ప్రయత్నిస్తాను. వెంటనే సమస్య పరిష్కారం కావాలని చూడకండి. ఒక రోడ్డు వేయాలంటే టెండర్ పిలవడానికి 45 రోజులు పడుతుంది.

కాబట్టి ప్రతి సమస్య వెంటనే తీర్చేయాలని అనుకోకండి. ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అడిగారు. దానిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను. జీవో 03 విషయంలో కూడా కొన్ని విషయాలను నా దృష్టికి తీసుకొచ్చారు. దానికి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను. ఇంటి పట్టాల మంజూరుకు యుద్ధ ప్రాతిపదికను అదాలత్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ని ఉప ముఖ్యమంత్రి పవన్ కోరారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బందారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, నిమ్మక జయకృష్ణ, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్ను దొర, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గర్, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌద, పాడేరు ఐటీడీఏ పీవో వి. అభిషేక్ గారు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన స్టాల్స్ పరిశీలించి...
## గిరిజనులతో నృత్యం చేసి...

పర్యటనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన అనంతరం జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. ఐటీడీఏ స్టాల్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ, వైద్యశాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్దకు చేరుకొని ప్రదర్శన తిలకించారు.

గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన వన్ ధన్ వికాస్ స్టాల్‌లో గిరిజన ఉత్పత్తులను పవన్ కళ్యాణ్‌రూ.1500 చెల్లించి కొనుగోలు చేశారు. శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ లో మహిళకు సీమంతం కిట్లను అందించి వారిని ఆశీర్వదించారు. అక్కడే పిల్లలకు బాలామృతం స్వయంగా తినిపించారు. అంతకుముందు గిరిజనుల సంప్రదాయ థింసా నృత్య ప్రదర్శనలో వాయిద్యాలకు అనుగుణంగా కాసేపు వారితో కలిసి నృత్యం చేశారు.







# జగన్‌రెడ్డి పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

- ఐదేళ్లూ ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదు
- కాలువల్లో గుర్రపుడెక్క తూడు కూడా తియ్యలేదు
- గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోంది
- అత్యంత వేగంగా ప్రాజెక్టులను పూర్తిచేసి నీరందిస్తాం
- నీటి సంఘాల్లో తమ గెలుపు.. వైసీపీకి చెంపపెట్టు
- మద్దతుగా నిలిచిన రైతులందరికీ ధన్యవాదాలు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో విధ్వంసానికి గురైన ఇరిగేషన్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు జగన్ రెడ్డి, వైసీపీకి చెంప పెట్టుగా అభివర్ణించారు. 100 శాతం స్టైక్ రేటుతో నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను రైతులు గెలిపించారంటే రైతాంగం అంతా కూటమి వైపే ఉందని స్పష్టమైందని తెలిపారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని, రైతులను కాపాడాలని చంద్రబాబు ఇరిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. కానీ గత జగన్‌రెడ్డి పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసానికి గురైందని ధ్వజమెత్తారు. కాలువల్లో కనీసం గుర్రపుడెక్క తూడును కూడా తియ్యలేదు. తట్ట మట్టిని కూడా తొలగించలేదు, సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులను పూర్తిగా విస్మరించారు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు. ఇటువంటి దుస్థితి నుండి అధిగమించి సాగునీటి వ్యవస్థను బలోపేతం చేయ డానికి కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించింది. నీటి సంఘాల ఎన్నికలకు ఏకపక్షంగా రైతులు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం ఘన విజయంగా భావించాలి. గత ఐదేళ్ల రైతు వ్యతిరేక పాలనతో అన్నదాతలు విసుగెత్తిపోయారని తెలిపారు.

**సాగునీటి సంఘాల్లో రైతు బిడ్డలకు అవకాశం**

సాగునీటి సంఘాల ఎన్నికలతో అన్నదాతలకు ఆ రైతుబిడ్డలే సేవ చేసే అవకాశం దక్కింది. 48 వేల మంది నీటి సంఘాల సభ్యులుగా, 6,059 మంది అధ్యక్షులుగా, 6,059 ఉపాధ్యక్షులుగా, 267 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లుగా, 267 డిస్ట్రి బ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్‌లుగా, 58 మంది ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌లుగా, మరో 58 మంది ప్రాజెక్ట్ కమిటీ వైస్‌చైర్మన్‌లుగా దాదాపు 60 వేల మంది ఈ సాగునీటి సంఘాల ద్వారా రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో 93 శాతం స్టైక్ రేట్‌తో కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే..నేడు ఏపీలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో వంద శాతం స్టైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులు గెలవడానికి మద్దతు తెలిపిన రైతులకు ధన్యవాదాలు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కోటి మంది రైతుల భాగస్వామ్యం తో కూటమి అభ్యర్థులు గెలిచారు. రాబోయే రోజుల్లో నిర్వీర్యమైన సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టడానికి సాగునీటి సంఘాలు చాలా దోహదపడతాయి. సాగునీటి సంఘాల వ్యవస్థను అందులో రైతుల భాగస్వామ్యాన్ని తీసుకు వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఉత్తరాంధ్ర, రాయలసీమకు సాగునీరు అందిస్తాం**

2027 డిసెంబర్ నాటిని పోలవరంను పూర్తి చేసే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నాం. పోలవరం ఎడమ కాలువ నుంచి ఉత్తరాంధ్రకు గోదావరి జలాల ను తరలించేందుకు రూ.900 కోట్లతో టెండర్లు పిలిచి 2025 జూన్ కల్లా నీటి ని అందించేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమకు హంద్రీనీవా ద్వారా సాగునీరు తాగునీరు అందించేందుకు రూ.2500 కోట్లతో డిసెంబర్‌లో పనులు ప్రారంభించి 2025 జూన్ నాటికి కనీసం 3550 క్యూసెక్కుల నీరును చివరి ఆయకట్టు ఎకరా వరకు అందించేందుకు కృషి చేస్తున్నాం. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను 2026 జూన్ నాటికి పూర్తి చేసి జలాలను వెనుకబడిన ప్రకాశం జిల్లాకు అందించేందుకు కృషి చేస్తున్నాం. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో ఉన్న సవాళ్లను అధిగమించి ప్రాజెక్ట్ పనులను వెంటనే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. నదుల అనుసంధానంతో ఏపీని కరువు రహిత రాష్ట్రంగా చూడడమే చంద్రబాబు కల. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టి ఆకరి ఆయకట్టు వరకు నీరు తీసుకెళ్లాలన్న చంద్రబాబు ఆలోచన, ఆశయం సాగు నీటి సంఘాలతో సాధ్యపడుతుందని ఆకాంక్షించారు.

# బెదిరించి రూ.24 లక్షలు తీసుకున్నారు

- వైసీపీ నేత గోపిరెడ్డి అనుచరుల నిర్వాకం
- బార్ లైసెన్స్ వచ్చినా కేసుల్లో ఇరికిస్తామన్నారు
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి మొర
- హౌసింగ్ బిల్లులు, భూ సమస్యలపై వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి





మంగళగిరి(చైతన్యరథం): బార్ లైసెన్సు వచ్చినా వైసీపీ నేత గోపిరెడ్డి అనుచరులు కాపీ ఇవ్వకుండా బెదిరించి రూ.24 లక్షలు తీసుకున్నారని పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన నాదెండ్ల రంగా రావు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తాను బార్ అండ్ రెస్టారెంట్ వ్యాపారం చేస్తూ ఉండేవాడనని,అందులో భాగంగా గత ప్రభుత్వం బార్ల ఏర్పాటుకు టెండర్లు పిలవగా తాను టెండర్ వేయడానికి ప్రయత్నిస్తే.. అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వెంకటరావు పిలిచి తనను బెదిరించాడని తెలిపారు. టెండర్ వేస్తే కేసుల్లో ఇరికిస్తామని భయపెట్టాడని... అయినా తాను టెండర్ వేసి బార్ లైసెన్స్ దక్కించుకున్నట్లు చెప్పారు. లైసెన్స్ ఫీజు కట్టాక ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి లైసెన్స్ కాపీ ఇవ్వకుండా వెళ్లి గోపిరెడ్డితో మాట్లాడాలని చెప్పారని.. తనను బెదిరించి రూ.24 లక్షలు తీసుకున్నారని వివరించాడు. డబ్బులు తీసుకున్న పిల్లి ఓబులరెడ్డి, బీరం భాస్కర్‌రెడ్డిలపై చర్యలు తీసుకుని తనకు డబ్బులు ఇప్పించాలని నేతలు మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ అశోక్ బాబు, అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలకు వినతిపత్రం అందజేశారు.

– గత ప్రభుత్వం జరిపిన రీ సర్వేలో తన పొలాన్ని వైసీపీ నేత అక్రమంగా ఎక్కించుకున్నాడని ఎన్టీఆర్ జిల్లా పెనుగ్రంచి పోలు మండలం సుబ్బాయిగూడెం గ్రామానికి చెందిన దొడ్డక సజ్జనకుమార్ ఫిర్యాదు చేశాడు. అధికారులు విచారించి తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

–పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కృష్ణాయపాలెం గ్రామానికి చెందిన పలువురు సమస్యను వివరిస్తూ తాము గతంలో నిర్మించుకున్న ఇంటికి బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు గ్రామంలో ఉన్న వైసీపీ సర్పంచ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి తమకు బిల్లులు రాకుండా అడ్డుకున్నాడని దయ చేసి తాము నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం గ్రామానికి చెందిన దడాల లక్ష్మీకాంతం కూడా గతంలో రావాల్సిన హౌసింగ్ బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని విన్నవించారు.

– మైనార్టీ కాలనీలో ఉన్న తన స్థలాన్ని వైసీపీ నాయకులు కబ్జా చేశారని కర్నూలుజిల్లా ఆత్మకూరుకు చెందిన మునీర్ అహ్మద్ ఫిర్యాదు చేశాడు. దయ చేసి వైసీపీ నాయకుల కబ్జా నుంచి తన స్థలాన్ని విడిపించి న్యాయం చేయాలని కోరాడు.

– తమకు వారసత్వంగా వచ్చిన భూములను చుక్కల భూములుగా చూపడంతో వాటిని అమ్ముకోవడానికి వీలులేక రిజిస్ట్రేషన్ చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నామని శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం గుంకేపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి తమ భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– తాము పట్టణంలో కొనుగోలు చేసిన భూమికి దొంగ పత్రాలు సృష్టించి కొల్లు పెద్దిరాజు అతని అనుచరులు కబ్జా చేసి కంచె వేశారని పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన వలవల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశాడు. అధికారులు విచారించి తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని విన్నవించాడు.

– తాను విభిన్న ప్రతిభావంతుడిని కావడంతో తన తండ్రి మరణానంతరం తమ భూమిని వైసీపీ మాజీ ఎంపీటీసీ కారుకోడి పోసమ్మ వారి కుమారులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామానికి చెందిన బొరగ రామకృష్ణ దొర ఫిర్యాదు చేశాడు. తన పొలానికి వేసిన కంచెను ధ్వంసం చేసి తనను చంపుతామని బెదిరిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



– ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు నుంచి వచ్చిన పలువురు అర్చకులు సమస్యను వివరిస్తూ భూములు కోల్పోయిన కేటగిరి–1 అర్చకులకు వేతనం పెంచా లని వినతిపత్రం ఇచ్చారు. అలాగే పక్కా స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అర్చకుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– కొంతమంది రాజకీయ నాయకులు హక్కులేని వ్యక్తులతో ఎస్సీ, ఎస్టీల చేత దొంగ పత్రాలు సృష్టించి తమ భూములను కొట్టేస్తున్నారని తిరుపతి రూరల్ మండ లం దామినేడు గ్రామ రైతులు ఫిర్యాదు చేశారు. ప్రతిపక్షంలో ఉండగా తమ గ్రామం లోని భూ సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వందల సంవత్సరాల నుంచి తమ ఆధీనంలో ఉన్న భూములపై తమకు హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

–రాష్ట్రంలో యూట్యూబ్ న్యూస్ చానల్స్‌ను నడుపుతున్న యాజమాన్యం, యూట్యూబ్ జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికి అక్రిడేషన్ కార్డులు అందిం చాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులకు ఇస్తున్న బెనిఫిట్స్‌ను తమకు కూడా కల్పించాలని యూట్యూబ్ జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.

## 5 శాతం జీఎస్టీ స్లాబ్ మించిన వస్తువులపై

# 1 శాతం ఏపీ ఫ్లడ్ సెస్

- జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల ప్రతిపాదన
- కీలకరంగాల్లో మార్పుచేర్పులపై పలు సూచనలు
- పరిశీలనకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు కౌన్సిల్ నిర్ణయం
- కేశవ్ ప్రసంగానికి ఇతర రాష్ట్రాల ప్రశంసలు




జైసల్మీర్ (చైతన్యరథం): ఐదు శాతానికి మించి జీఎస్టీ శ్లాబులో ఉన్న వస్తువులపై రాష్ట్రంలో అదనంగా 1 శాతం ఏపీ ఫ్లడ్ సెస్ విధించాలని జీఎస్టీ కౌన్సిల్‌ను ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. దీని వల్ల పేదలు, మధ్య తరగతి ప్రజలపై ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపారు. ఈ సెస్ ద్వారా ఏపీలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస చర్యలు చేపడతామని వివరించారు. 2018లో కేరళ వరదల సమయంలో ఇదే తరహా సెస్ విధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో శనివారం జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పలు సూచనలు చేశారు. ఏపీకి సంబంధించిన వివిధ అంశాలపై జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించారు. కీలక రంగాలకు సంబంధించి జీఎస్టీ విధానంలో తేవాల్సిన మార్పుచేర్పులపై కీలక సూచనలు చేశారు. కీలకాంశాలపై ఏపీ సీఎం చంద్రబాబు తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఇన్నోవేషన్లకు ప్రోత్సహమిచ్చేలా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు నిర్వహించే రీసెర్చ్ సర్వీసెస్ కు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని పయ్యావుల కోరారు. పేదలకు రేషన్ ద్వారా ఇచ్చే పోర్టిఫైడ్ బియ్యంపై జీఎస్టీ సుంకాన్ని తగ్గించాలి. ఐజీఎస్టీ సెటిల్మెంట్ వ్యవస్థను మరింత పారదర్శకంగా చేపట్టాలి. రాష్ట్రాలకూ డేటా అందుబాటులో ఉండేలా చూడాలి. చిన్న వ్యాపారస్తులు.. కాంపోజిషన్ జీఎస్టీ చెల్లింపుదారులకు అద్దెల విషయంలో విధించే రివర్స్ ఛార్జ్ మెకానిజం–ఆర్‌సీఎం నుంచి మినహాయింపు ఇవ్వాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో భాగంగా జీఎస్టీ రిజిస్ట్రేషన్లను మరింత సులభతరం చేసేందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలి.. అలాగే బోగస్ రిజిస్ట్రేషన్లను అరికట్టాలని జీఎస్టీ కౌన్సిల్‌కు పయ్యావుల సూచించారు.

### పరిశీలనకు మంత్రి వర్గ ఉపసంఘం

పయ్యావుల కేశవ్ సహా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన సూచనలను పరిశీలించేందుకు మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తూ జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. తాను చేసిన సూచనలపై వెంటనే మంత్రి వర్గ ఉప సంఘం వేసినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.

### కేశవ్ ప్రసంగానికి ప్రశంసలు

ఇలా ఉంటే కేశవ్ ఇచ్చిన కీ–నోట్ ప్రసంగానికి ఇతర రాష్ట్రాల ఆర్థిక శాఖ మంత్రుల నుంచి ప్రశంసలు వచ్చాయి. రాష్ట్రానికి ఏం కావాలో ప్రజెంట్ చేస్తూనే.. వివిధ రంగాల్లో జీఎస్టీ కౌన్సిల్ అనుసరించాల్సిన విధానాలను చక్కగా వివరించారని వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు మెచ్చుకున్నారు. అంతే కాకుండా ఏపీలో ప్రభుత్వం మారాక జాతీయ స్థాయిలో పాజిటివ్ టాక్ వినిపిస్తోందని పయ్యావులతో వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు చెప్పటం విశేషం.

పయ్యావుల కేశవ్ వెంట ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, కమర్షియల్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ అహ్మద్ బాబు జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.

---

### సీఎం చంద్రబాబు నిర్ణయాలతో

## సాగునీటి సంఘాలకు పునరుజ్జీవం

- రైతులకు మేలు జరిగేలా ఎన్నికలు
- చివరి ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యం
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్ధసారథి

బాపట్ల(చైతన్యరథం): గత ప్రభుత్వంలో అలంకారప్రాయంగా మారిన సాగునీటి సంఘాలు పునరుజ్జీవం పోసుకుంటున్నాయని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్ధసారథి పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికలు అమర్తలూరు మండలం కూచిపూడి జలవనరుల శాఖ డీఈ కార్యాలయంలో శనివారం జరిగాయి. చైర్మన్ పదవికి పంతాని మురళీధర్, వైస్ చైర్మన్ పదవికి నువ్వుల సునీల్‌చౌదరి నామినేషన్ దాఖలు చేశారు. సంఘాల కమిటీ సభ్యులంతా వారిద్దరికే మద్దతునిచ్చారు. దీంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి, జిల్లా వనరుల శాఖ ఎస్‌ఈ ఎస్.కె.అబూ తలీమ్ అధికారికంగా ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లకు మంత్రితో పాటు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు తీసుకు వెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. జలవనరులు, వ్యవసాయ రంగాలకు రాష్ట్ర ప్రభు త్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. నీటి సంఘాల వ్యవస్థను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. వ్యవసా యంలో అడ్డంకులను తొలగించి రైతులను ఆదుకోవడానికి సాగునీటి సంఘాల వ్యవస్థ చాలా అవసరమని గుర్తించి చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలతో నీటి సంఘాలు పునరుజ్జీవం పోసుకుంటున్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులంతా కలిసి పనిచేశారన్నారు. ఎన్నికలతో కృష్ణా పశ్చిమ డెల్టా కింద ఉన్న నీటి సంఘాలన్నీ బలంగా మారి రైతులు లబ్ధిపొందుతారని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మా ణం ఇప్పటికే జాప్యంపై ప్రభుత్వానికి రూ.వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇకనుంచి జాప్యం లేకుండా నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో రైతులు సుమారుగా రూ.10 వేల కోట్లు నష్ట పోయారన్నారు. చింతలపూడి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రజా సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంతో ప్రభు త్వం పనిచేస్తుందన్నారు. రైతుల అభివృద్ధి కోసం నీటి సంఘాల ఎన్నికలు జరిగాయన్నా రు. పత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి వారే పరిపాలన సాగించుకునే వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తుందని..రైతులే రారాజులు కావాలని ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల ప్రాజెక్టు గుంటూరు ఎస్‌ఈ పి.వెంకటరత్నం, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, సహాయ ఎన్నికల అధికారి, చీరాల డీఈ ఎన్.కె.వి.ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



---

## సాహస క్రీడల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు
- ఆర్మీ అడ్వెంచర్ వింగ్ డైరెక్టర్‌కు వినతి

ఢిల్లీ (చైతన్యరథం): ఏపీలో సాహసోపేత క్రీడా కార్యకలాపాలు నిర్వహించాలని, అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. ఈ మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఆర్మీ అడ్వెం చర్ వింగ్ డైరెక్టర్ కల్నల్ పి.ఎస్.చౌహాన్‌ను, ఆయన బృందాన్ని శనివారం కలిశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌యాక్టివిటీస్‌కు సంబంధించిన అంశాలపై వారితోచర్చించారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సౌకర్యాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని విన్నవించారు.దీనిపై కల్నల్ చౌహాన్ కూడా సానుకూలంగా స్పందించారని రవినాయుడు తెలిపారు.



### తైక్వాండోను విస్తృతం చేస్తాం..

ఢిల్లీలో కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సంయుక్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా తైక్వాండో లీడర్స్ సెమినార్‌లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు రవినాయుడు పాల్గొన్నారు. ఏపీలో అమలుచేస్తున్న నూతన స్పోర్ట్స్ పాలసీల గురించి వివరించారు. రాష్ట్రంలో తైక్వాండోను విస్తృతం చేసేందుకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొరియన్ కల్చరల్ సెంటర్, ఇండియా తైక్వాండో సభ్యులు రవినాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ చైర్మన్ ప్రదీప్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై విష ప్రచారమా.. జాగ్రత్త

- కూటమి ప్రభుత్వ విజయాలను ఓర్వలేకే అక్కసు
- మూడు రాజధానుల పేరుతో నాశనం చేశావు
- ఐదేళ్లూ ప్రజలను, రైతులను కేసులతో వేధించావు
- అభివృద్ధి పేరుతో నీ తండ్రి మాదిరి భూములు లాక్కోలేదు
- ఇష్టమొచ్చినట్లు అబద్ధాలు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు
- సాక్షి పత్రిక, చానల్... ఒళ్లు దగ్గర పెట్టుకుని రాయండి
- ఎందుకు ఖర్చుచేస్తున్నామో తెలుసుకుంటే మంచిది
- ఉపాధి కల్పన, సంపద సృష్టికి కేంద్రం అమరావతి
- మోడల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేలా ముందుకు సాగుతున్నాం
- టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): అమరావతిపై రాతలు రాసేటప్పుడు సాక్షి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాను ఒళ్లు దగ్గర పెట్టుకుని రాయాలని టీడీపీ తరపున ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు హెచ్చరించారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సాక్షి పత్రిక, సాక్షి మీడియా విష ప్రచారాన్ని ఖండించారు. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతోందనేది అందరికీ తెలిసిందే. అయితే భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని సాక్షి పత్రిక వ్యంగంగా రాసుకుంటుంది.మాట్లాడితే నా పత్రిక, నా ఇష్టం అంటారు. ఇలాంటి వింత పోకడలు కలిగిన పత్రిక సాక్షి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. వైసీపీ చేసిన దుర్మార్గాలు అన్నీ ఇన్నీ కావు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. ఎన్డీయే ప్రభుత్వం సక్సెస్ ఫుల్‌గా బయటికి వస్తోందనే ఉక్రోషం, జలసీ వైసీపీ నాయకుల్లో ఉంది. కూటమి ప్రభుత్వ విజయాలను భరించలేని పరిస్థితుల్లో వైసీపీ ఉంది. జగన్‌కు ఒక పక్క కేసులు, మరో పక్క వారి పట్ల నిరసనలతో వారు అతలాకుతలమవు తున్నారు. వారు చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతు న్నాయి. జగన్ మోహన్‌రెడ్డి టీమ్‌కు ఊపిరి ఆడటం లేదు. ఈ కారణంగా వారి పత్రికలో వారు ఇష్టమొచ్చి నట్లుగా రాసుకుంటున్నారు. విద్యావ్యవస్థ పాడైపోయిం దని మొన్నటివరకు రాశారు. నేడు రాజధాని అమరా వతి పై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

### అమరావతిని నాశనం చేశారు

రాష్ట్రంలోని డబ్బులన్నీ అమరావతిపై పెట్టారని ప్రచారం చేస్తున్నారు. అమరావతిపై మాట్లాడే హక్కు సాక్షికే కాదు.. వైసీపీ సభ్యులెవరికీ లేదు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. 2014-19లో అమరావతికి మద్దతు తెలుపుతూ అధికారంలోకి రాగానే మూడు రాజధానులు అని చెప్పి అమరావతిని నాశనం చేశారు. అమరావతి కాదు భ్రమరావతి అని, అది స్మశానం అని ఒక నాయకుడు, ఇదంతా గ్రాఫిక్ అని మరో నాయకుడు చెబుతూ ఇష్టమొచ్చినట్లు వాగారు అమరావతి నిర్మాణానికి సేకరించిన ఇసుక, కంకర, సిమెంటు అన్నీ ఈ ప్రాంతంలోని వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు దోచుకుపో యారు. ఇంతటి దిగజారుడుతనమా? డబ్బులన్నీ అమరావతికి ఖర్చు పెడుతున్నారని కర పత్రికలో గగ్గోలు పెడుతున్నారు. అవసరమైన చోట ఖర్చు పెట్టక తప్పదు. కొంత మంది అజ్ఞానులకు ఈ విషయం తెలియదని హితవుపలికారు.

### ఎందుకు ఖర్చు పెడుతున్నామో తెలుసుకోవాలి

అమరావతి అనేది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు. ఉదాహరణకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టారు..నీరు వచ్చాయి..పంటలు పండుతున్నాయి. దీంతో జీడీపీ పెరిగింది. నేషనల్ ప్రాజెక్టు పోలవరంవల్ల కొన్ని లక్షల ఎకరాలు సాగు అవుతుంది.. జీడీపీ పెరుగుతుంది. అమరావతి కూడా ఒక ప్రాజెక్టు. అమరావతిలో నీరుందవు ఫైనాన్స్ ఉంటుంది.. డెవలప్‌మెంట్ ఉంటుంది. ఏ రాష్ట్రంలోని క్యాపిటల్ అయినా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తుంది.అలాగే నేడు అమరావతికి వరల్డ్‌బ్యాంక్ ఫైనాన్స్ చేస్తుంది. మేము రూ.15 వేల కోట్లు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా తెలిపింది. బ్యాంక్ నుంచి రుణం తెచ్చుకోండి మేం సహాయం చేస్తామని కేంద్రం చెప్పింది. అమరావతి ఎక్కడ ఆగిపోయిందో అక్కడ నుంచి మళ్లి నిర్మాణం ప్రారంభిస్తున్నాం. అమరావతిని మారిస్తే అప్పటికే వాడిన ప్రజాధనం వృధా అవుతుందని జగన్‌రెడ్డి ఏనాడూ ఆలోచించలేదు. మొండితనంగా మూడు రాజధానుల బిల్లు పెట్టి కౌన్సిల్‌లో మాపై దాడి చేసి, చైర్మన్ పై పేపర్లు చింపి విసిరేసి దారుణం గా వ్యవహరించారు. అయినా మేం చేసిన పోరాటంతో రాజధాని నిలిచింది.అమరావతికి వేలకోట్లు ఖర్చు పెడుతున్నారని అంటున్నారు.. ఎందుకు ఖర్చు పెడుతు న్నామో జగన్ రెడ్డి అర్థం చేసుకోవాలని హితవుపలికారు.

### ఉపాధి కల్పన, సంపద సృష్టికి కేంద్రం అమరావతి

తెలంగాణలో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. లక్షలాది మంది యువత సెటిల్ అయ్యారు. జీనోమ్ వ్యాలీ అక్కడ అభివృద్ధి చెందింది. ఫార్మా రంగంలో కూడా యువత సెటిల్ అయ్యారు. కేటీఆర్ స్వయంగా జీనోమ్ వ్యాలీ గురించి పొగిడారు. అమరావతి ఉపాధి కల్పనకు, ఫైనాన్స్ జెనరేషన్‌కు కేంద్రంగా ఉండాలనే ఉద్దేశంతో అమరావతిని చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి అమరావతి ఓ వెహికల్ గా ఉండాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. మేం అభివృద్ధి పేరుతో నీ తండ్రి మాదిరి అసైన్‌మెంట్ భూములు లాక్కోలేదు. నీ తండ్రి లాక్కున్న భూములను ప్రభుత్వానికి స్వాధీ నం చేస్తానని అసెంబ్లీ వేదికగా ఒప్పుకుని నువ్వు నేటికీ అప్పజెప్పలేదు. పులివెందులలో నీ తండ్రి, నువ్వు చేసిన దుర్మార్గాల గురించి ప్రజలు నేడు చెబుతున్నారు.

### ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారు

నువ్వు చేసిన దుర్మార్గాలను అమరావతిపై ఆపాదిస్తే నీ పప్పులు ఉడకవు. నీకు అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. నిన్ను ఇంట్లో కూర్చోబెట్టాలనే రాష్ట్ర ప్రజలు నీ పార్టీకి 11సీట్లు ఇచ్చారు. నువ్వు నోరు మూసుకుని ఇంట్లో కూర్చో...లేదంటే నీ నల్లధనంతో నీ కాలం గడుపు. నీకు సాక్షి పత్రిక, ఛానల్ ఉందని ఇష్టం వచ్చినట్లు అబద్ధాలు చెబుతామంటే ప్రజలే నీకు మరోసారి బుద్ధి చెబుతారు. అమరావతికి భూము లు ఇచ్చిన రైతులకు మేం ప్లాట్లు ఇస్తే.. నువ్వు ముఖ్యమంత్రి అయ్యాక ఆ ప్లాట్లల్లో సరిహద్దు రాళ్లను పీకేసి ఆ ప్రాంతం మొత్తాన్ని అడవిలా తయారు చేశారు. 2019జూన్‌కు ముందు.. 2022 తర్వాత అమరావతిని చూసిన వాళ్లు అమరావతి ప్రాంతాన్ని గుర్తుపట్టలేనంతగా నాశనం చేశావ్. అమరావతి కోసం పోరాటాలు చేసిన మహిళా రైతులపై పోలీసు నిర్బంధాలు, దాడులు, అక్రమ కేసులతో వేధించావు.. దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించావు..అమరావతి మహిళలు స్నానాలు చేస్తుంటే ఆ ప్రాంతంలో డ్రోన్లు తిప్పి వేధించావు.. నువ్వు అసెంబ్లీకి వెళ్లాలంటే పరదాలు కప్పుకు న్నావు. ఇంత చేసిన నువ్వు అమరావతిని చంద్రబాబు అభివృద్ధి చేస్తుంటే నిధులన్నీ అమరావతికే పెట్టేస్తున్నారని అంటున్నావంటే...నీకు ఇంగిత జ్ఞానం లేదని అర్థం. నీకు అమ రావతి అంటే ఒక శాతం కూడా అర్థం కాలేదు.

### రాజధానితో రాష్ట్రం అభివృద్ధి..

అమరావతి అనేది పోలవరం, నాగార్జున సాగర్, నాగావళి లాంటి ప్రాజెక్టు. నాగార్జున సాగర్‌ను నెహ్రూ It is the temple of development అన్నారు. జగన్ కు అభివృద్ధి అంటే తెలియదు. ముంబాయి, చెన్నై, హైదరాబాద్ రాజధానులు ఎంతో అభివృద్ధి చెంది రాష్ట్రాలకు రాబడి తెచ్చిపెడుతున్నాయి. రాష్ట్రాల అభివృద్ధికి రాజధానులు తోడ్పడతాయి. అలాగే అమరావతి కూడా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుంది.అమరావతిని అభివృద్ధి చేసి ఉండి ఉంటే ఈ పాటికి పెద్ద సిటీగా మారి ఉండేది. పాతిక నుంచి 30వేలు పాపులేషన్ ఒక గొప్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో అక్కడ డెవలప్ అయ్యేది. అక్కడ కోర్ క్యాపిటల్ ఉందని ప్రజలు భావిస్తే చుట్టుపక్కల అభివృద్ధిని ఎవరూ ఆపలేరు. ఇలాంటి అవకాశాలను మేం చేజార్చుకున్నామే అని జగన్ మదనపడే రోజులొస్తాయి. సాక్షి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాను సరిచేసుకోవాల్సిన అవసరముందని హితవుపలికారు. లేకుంటే ప్రజలు వాటికి ఎక్కడో ఒక చోట బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### అందుకే 11 సీట్లతో మూలన కూర్చోబెట్టారు

అమరావతిలో ఉద్యమం చేస్తున్న వారి మీద వైసీపీ చేసిన దాష్టీకం అంతా ఇంతా కాదు. అమరావతి రైతులు పాదయాత్ర చేపడితే అనేక అడ్డంకులు సృష్టించారు. దుర్గగుడికి వెళ్లనివ్వలేదు. శ్రీకాకుళం, విశాఖ పట్నంలో అమరావతి రైతుల ర్యాలీని గొడవలు సృష్టించి ఆపించారు. ఎన్ని రకాలుగా గొడవలు చేయాలో అన్ని రకాలుగా గొడవలు చేశారు. ఫలితంగా ప్రజలు మీకు 11 సీట్లిచ్చి మూలన కూర్చోబెట్టి మాకు పట్టం కట్టారు. ప్రజల మనోభావాల్ని దెబ్బతీశారు. అమరావతి డెవలప్ కావాలి అని ప్రజల మనసుల్లో ఉందని అర్థం అయి కూడా మొండి వాదనతో ముందుకెళ్లారు. కౌన్సిల్‌లో కూడా దారుణంగా వ్యవహరించారు. మంత్రులతో సహా కౌన్సిల్ సభ్యులు టీడీపీ సభ్యులపై దాడి చేశారు. కౌన్సిల్ స్పీకర్‌పై కూడా దాడి చేశారు. బిల్ ఆపాలని చేసిన ప్రయత్నం అంతా ఇంత కాదు. ప్రజల మనోగతానికి వ్యతిరేకంగా వెళ్లినందుకు తగిన శాస్తి జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి వెన్ను దన్నుగా నిలిచే అమరావతి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే డెస్టినేషన్‌గా తయారయ్యే అమరావతిని భవిష్యత్తులో మనం చూస్తాం. అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన ఎంత తాపత్రయ పడుతున్నారో అందరికీ తెలిసిందే. ఇలాంటి పిచ్చి రాతలు రాయిస్తే అమరావతి నిర్మాణం ఆగిపోదని గ్రహించాలి. కాలం కలిసొస్తే జగనే చూస్తాడు.. ఏడుస్తాడు.. జగన్ చేసిన పాపాలకు ప్రాయశ్చితం చేసుకోవాలి. ఆయన చేసిన తప్పులు మెడకే చుట్టుకునే రోజులు రాబోతున్నాయి. కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణం చేయాలనే పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఉంది. అమరావతిని మోడల్ క్యాపిటల్‌గా నిర్మిస్తామని స్పష్టం చేశారు.

# రజకుల సంక్షేమానికి చంద్రబాబు కృషి

- ఎమ్మెల్సీ దువ్వారపు, ఎమ్మెల్యే గల్లా మాధవి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆత్మీయ సమావేశం

మంగళగిరి(చైతన్యరథం): రజకుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం రజకుల ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు డైరెక్టర్ల నియామకంపె హర్షం వ్యక్తం చేశారు.

పార్టీలో కష్టపడిన వారికి టీడీపీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. రజకులందరూ ఐక మత్యంగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వం రజకులకు చేసిన మేలు శూన్యమని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచేందుకు నిత్యం కృషిచేస్తున్న చంద్రబాబుకు రజకులు ఎప్పుడూఅండగా ఉండాలనిపిలుపునిచ్చారు. మారుతున్న కాలానుగుణంగా రజకులు అన్నిరంగాల్లో రాణించేలా ప్రభుత్వంవారికి అండగా ఉంటుందని పేర్కొ న్నారు. రజకుల ఉన్నతి కోసం భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు.



# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన జగన్

- స్కూళ్లు, కాలేజీలలో డ్రగ్స్ కల్చర్ తెచ్చారు
- విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు
- ఉపాధ్యాయులను సైతం అవమానించారు
- డీఎస్సీ అంటూ నిరుద్యోగులను మోసగించారు
- నేడు లోకేష్ కృషితో విద్యారంగం అభివృద్ధి
- మాజీ మంత్రి పీతల సుజాత



మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత పాలనలో ప్రభుత్వ పాఠశాలలు అంటేనే చిన్నచూపు ఉండేదని, కూటమి ప్రభుత్వంలో విద్యారంగం బలోపేతానికి చేస్తున్న కృషి చూసి తల్లిదండ్రులే రెడ్ కార్పెట్ పరిచి మరీ పాఠశాలలకు పంపిస్తున్న పరిస్థితులు నేడు మనం చూస్తున్నామని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం లోకేష్ చూపిస్తున్న చొరవ, కృషి అభినందనీయమని ప్రశంసించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న తీరు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నుంచి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వరకు కూడా తనదైన శైలిలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకువెళుతున్న లోకేష్ ప్రజల మెప్పుపొందుతారని చెప్పారు. ఆయ న కృషి ఫలితంగా రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, అలాగే ప్రభుత్వ పాఠశా లలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోందని తెలిపారు. 2014-2019 చంద్రబాబు ప్రభుత్వంలో 94 శాతం ఫలితాలు సాధించామని, అదే వైసీపీ ప్రభుత్వంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలు 70-75 శాతానికి ఎందుకు పడిపో యాయో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. విద్యారంగంపై జగన్‌రెడ్డి చేస్తు న్న ప్రచారాలు అబద్ధాలే అని ఈ ఫలితాలే చెబుతున్నాయని వ్యాఖ్యానించారు.

### డీఎస్సీ పేరుతో నిరుద్యోగులనూ మోసగించారు..

ప్రతి సంవత్సరం డీఎస్సీ వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా నిరుద్యోగులను మోసగించారు. నేడు జగన్మోహన్ రెడ్డి తాను ఏదో అద్భుతాలు చేసినట్టు మాట్లాడుతున్నారు..అసలు జగన్‌రెడ్డి వల్లే రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పడిపోయాయని దుయ్యబట్టారు. 2014-2019 కాలంలో రెండు డీఎస్సీలు నిర్వహించి వేలాదిమంది ఉపాధ్యాయులను నియమించిన ఘన చరిత్ర చంద్ర బాబుది. నేడు కూడా ఇచ్చిన మాట ప్రకారం లోకేష్ 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నారని చెప్పారు.

### బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని అబద్ధాల ట్వీట్లు

గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు కాపలాగా పెట్టారు. రకరకాల యాప్‌ల పేరుతో వేధించి వారిని అవమానించారు. కూటమి ప్రభుత్వంలో అదే ఉపాధ్యాయులను విధి నిర్వహణలలో తలెత్తుకుని బతికేలా చేస్తున్నామని చెప్పారు. జీవో 3పై సరైన చర్యలు తీసుకోకుండా గిరిజన ఉపాధ్యాయుల అవకాశాలు దెబ్బతీశారు. జీతాలను కూడా సరిగ్గా ఇవ్వకుండా ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టారు. జీవో 117 తెచ్చి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రాంతాలలో పాఠశాలలను మూసివేసే పరిస్థితికి తెచ్చా రు. 5 లక్షల మందికి పైగా పేద విద్యార్థులకు విద్యను దూరం చేశారు. డ్రగ్స్ మాఫియా నడిపి పాఠశాలలు, కాలేజీలలో డ్రగ్స్ కల్చర్ తెచ్చి విద్యార్థుల జీవితాలు నాశనం చేశార ని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, చిక్కీలు, కోడిగుడ్లు ఇలా రూ.6 వేల కోట్లకు పైగా బకాయిలు పెట్టి బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని తాను ఏదో విద్యా రంగాన్ని ఉద్ధరించినట్టు అబద్ధాలతో ట్వీట్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించి ఒకటో తేదీనే జీతాలు ఇస్తు న్నాం. "పాఠశాల పండుగ" నిర్వహించి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నాం. డ్రగ్స్ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించి వేస్తున్నాం..700 మంది ఎస్టీ యువతను ఉపాధ్యా యులుగా నియమించాం. రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా అభివృద్ధి చేయడానికి విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యావికాసం-మానవ వనరుల అభివృద్ధికి టీడీపీ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

---

## కూటమి ప్రభుత్వంపై
# దుష్ప్రచారం సిగ్గుచేటు

**- జగన్‌రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి**
**- టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ సవాల్**



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డికి దమ్ముంటే వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో రాజీనామా చేయించి తిరిగి గెలిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని వారు పదేపదే చెప్పడం వల్ల ప్రయోజనం లేదన్నారు. పార్టీ నుంచి జారుకుంటున్న నాయకు లను కాపాడుకోవటానికి మూడు నెలలుగా జమిలీ ఎన్నికల జపం చేశారు. పార్లమెం టులో బిల్లులు ప్రవేశపెట్టిన తరువాత జమిలీ ఎన్నికలు 2034 లోనే వస్తాయని స్పష్టం అయిన తర్వాత నోటికి తాళం పడిందన్నారు. ధాన్యం కొనుగోలు లో 48 గంటల్లో డబ్బులు చెలిస్తుంటే రైతులు సంతోషంగా ఉన్నారు.. రైతుల ధర్నా అని జగన్ పిలుపు ఇస్తే అ ధర్నా తుస్సుమంది.. ఒక్క రైతూ హాజరుకాలేదు. వైసీపీ నాయకులు కూడా పోలేదు..వైసీపీ సైకోలు మాత్రమే పాల్గొన్నారని తెలిపారు. మాట్లాడితే సూపర్ సిక్స్ అమలు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్న ఆయన కంటికి ఉచిత గ్యాస్ పథకం అమలు, 64 లక్షల మంది వృద్ధులకు పెంచిన రూ.4 వేలు, 210 చోట్ల అన్న క్యాంటీన్లు కనిపించ దం లేదా అని ప్రశ్నించారు. ఆయన హయంలో పెట్టిన ఆరోగ్య శ్రీ బకాయిలు రూ. 1600 కోట్లు ఈ కూటమి ప్రభుత్వం తీర్చి ఆరోగ్యశ్రీని గాడిలో పెట్టిన సంగతి తెలియ దా? అని ప్రశ్నించారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసి 8 సార్లు ట్రూ అప్‌చార్జీలు వేసి ప్రజల నడ్డి విరిచిన జగన్‌రెడ్డి కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా ధర్నా చేయాలని ఏ మొఖం పెట్టుకుని పిలుపునిస్తున్నాడని ప్రజలే ఛీకొడుతున్న విషయం కనిపించ దం లేదా అని మండిపడ్డారు. విద్యార్థులకు తన హయాంలో ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌కు చెల్లించ వలసిన రూ.3500 కోట్లు చెల్లించకుండా ఇప్పుడు ధర్నా చేయాలని చెప్పడం సిగ్గుచేట న్నారు. రాజధాని కట్టకుండా మూడు రాజధానుల పేరుతో నాటకం ఆడి అమరావతి నిర్మాణానికి అదనంగా రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచి తిరిగి నిర్మాణానికి అదనంగా మరో రూ.15 వేల కోట్లు ఖర్చు పెరగటానికి కారకుడ య్యాడు. రోడ్లు వేయకుండా గోతులతో రహదారులను ధ్వంసం చేసి ప్రజలకు నరకం చూపాడని ధ్వజమెత్తారు. ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు అంశాలతో ముందుకు సాగుతోందన్నారు. తన హయాంలో దోపి డీ, అరాచకాలు తప్పితే ఏ మాత్రం అభివృద్ధి లేని పాలన చేసిన జగన్‌రెడ్డి తిరిగి తనతో పాటు తన ఎమ్మెలేలు, ఎంపీలతో రాజీనామా చేసి ప్రజల తీర్పు పొందిన తర్వాతే ఈ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయాలని హితవుపలికారు. వారందరూ పోటీ చేసి ఓడిపోవటం ఖాయమని స్పష్టం చేశారు. భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలో పెట్టి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న కూటమి ప్రభుత్వం తీరు చూడలేక దుష్ప్రచారానికి పూనుకోవ దం ఆయన సైకో చేష్టలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

## లయోలా కళాశాల ప్రాంగణంలో వాకింగ్‌కు రోమ్ నుంచి అనుమతి కావాలట!

- లయోలా కళాశాల యాజమాన్యం వింత సమాధానం
- ప్రాంగణంలో వాకర్స్‌ను అనుమతించకుండా ఇబ్బందులు
- ప్రజాప్రతినిధులు సిఫార్సులు చేసినా లెక్కచేయని వైనం
- శాంతియుత ఆందోళన చేపడుతున్న నగరవాసులు

విజయవాడ(చైతన్యరథం): ప్రజా ప్రతి నిధులు, అధికారులు చెప్పినా లయోలా కళాశాల యాజమాన్యం వైఖరి మార్చు కోకపోవడంతో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాంతియుత నిరసనకు సిద్ధమ య్యారు. కళాశాల మైదానంలో ఉద యం, సాయంత్రం నడిచేందుకు అను మతి ఇవ్వాలని కొద్దిరోజులుగా వాకర్స్ ఆందోళ చేపడుతూనే ఉన్నారు. ఇప్పటి కే ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సీపీ రాజశేఖర్‌బాబు కళా శాల యాజమాన్యంతో చర్చించారు. సామరస్యంగా సమస్య పరిష్కరిస్తామని మాటిచ్చిన నేపథ్యంలో వాకర్లు ఈనెల 15వరకు వేచిచూశారు.యాజ మాన్యం నుంచి నిర్ణయం వెలువడని నేపథ్యంలో 19వ తేదీ ఉదయం 6గంటలకు కళా శాల ప్రధాన ద్వారం వద్ద శాంతియుత నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వాకర్లు పాల్గొన్నారు. కళాశాల మైదానంలో రెండు దశాబ్దాలు గా నగరవాసులు ఉదయం, సాయం త్రం వేళల్లో నడుస్తున్నారు. లయోలా వాకర్స్ క్లబ్ స్థాపించి విద్యార్థులకు ఉప కార వేతనాలు ఇవ్వ డమే కాకుండా వైద్యశిబిరాలు నిర్వహించారు. క్లబ్‌లో వేలకు పైగా సభ్యు లు కూడా ఉన్నారు. వాకర్లు అమరావతి రన్నర్స్ సంఘం పేరిట జాతీయ, అంతర్జాతీయ స్థాయి సైకిల్, నడక పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారు. 2021లో కరోనా సందర్భంగా కళాశాల ప్రాంగణం మూతపడింది. తర్వాత నడకకు ప్రభుత్వాలు అనుమతి ఇచ్చినా యాజమాన్యం వారిని అనుమతించడం లేదు. దాంతో రోడ్లపై కాలుష్యం కోరల్లో వాకింగ్‌కు వెళుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు దూరాభారాన్ని లెక్క చేయకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లి వాకింగ్ చేస్తున్నారు. నడకకు అనుమతి ఇవ్వాలని యాజమాన్యాన్ని పలుమార్లు అభ్యర్థించగా.. తమ చేతుల్లో ఏమీ లేదని, రోమ్‌లో నిర్ణ యం తీసుకుంటారని చెప్పడం విడ్డూరంగా ఉందని వాకర్లు అంటున్నారు. ఈ విషయం పై ప్రముఖ న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ స్పందిస్తూ విజయవాడ నగరవాసులకు ఎంతో సుపరిచతమైన లయోలా కళాశాల మైదానంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నడవాలంటే రోమ్ నగరం నుంచి అనుమతులు తీసుకోవాలంటూ కళాశాల యాజమాన్యం మెలికపెట్టడం దారుణమని, కళాశాల సిబ్బంది కావాలనే ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. నగరవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

---

## ఎస్‌ఆర్‌ఎంలో రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్

పాల్గొన్న ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ
టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పిలుపు

మంగళగిరి(చైతన్యరథం): గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గరలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో శనివారం రెండో రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా ఎప్పటికప్పు డు టెక్నాలజీ అభివృద్ధి చెందుతుందన్నారు. నూతన టెక్నాలజీ కనుగొనటానికి మీరు చేసే పరిశోధనలకు కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ప్రతిఒక్కరూ టెక్నాలజీ మీద అవగాహన కలిగి ఉండడం నేటి తరానికి ఎంతో అవసరమని సూచించారు.



చైతన్యరథం

## ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు

**●హెచ్చరించిన వి.ఎం.ఆర్.డి.ఎ చైర్పర్సన్ ఎం.వి ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): మున్సిపల్‌శాఖకు సంబంధించిన వాణిజ్య సముదాయాలు, ఖాళీ స్థలాలు వారికి నిర్దేశించి కేటాయించిన పరిధి కంటే ఎక్కువగా ఆక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని వీఎంఆర్‌డిఏ చైర్పర్సన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ హెచ్చరించారు. మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్‌తో కలిసి శనివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించిన ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ... కైలాసగిరి రోప్ వే ఎదురుగా ఉన్న రాక్ పార్క్‌లో సంస్థ నిర్దేశించి కేటాయించిన స్థలం కంటే ఎక్కువగా ఆక్రమించి వ్యాపార కార్యకలాపాల చేస్తున్నట్లు ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలు రావడం బాధాకరమన్నారు. ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశాలు జారీ చేశామని, సందర్శకులను విశేషంగా ఆకట్టుకునేలా పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

మున్సిపల్‌శాఖ ఆదాయానికి గండి కొడుతు ఆయా ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాల పేరిట ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారులకు కేటాయించిన స్థలంలోనే వారి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. చైర్పర్సన్ ప్రణవ్ గోపాల్ ఆదేశాలతో వీఎంఆర్‌డిఏ సిబ్బంది కైలాసగిరి రోప్ వే ఎదురుగా రాక్ పార్క్‌లో ఆక్రమణలను తొలగించి అక్కడున్న దుకాణాలు సీజ్ చేశారు.

## రైతులకు సకాలంలో సాగునీరు అందించేలా కృషిచేయాలి

**●గెలిచిన అభ్యర్థులకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి అభినందన**



సాలూరు (చైతన్యరథం): నీటి సంఘాల ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు లేకుండా స్వచ్ఛందంగా కూటమి బలపరిచిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ ఎన్నికలు నిర్వహించినా బెదిరింపులతో ఏకగ్రీవంగా మార్చుకున్నారని గుర్తుచేశారు. అలాంటి సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారుల ఎన్నికలు నిర్వహించినట్లు మంత్రి పేర్కొన్నారు. నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. గెలుపొందిన వారు కాలువలు, చెరువుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వారికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. శనివారం జరిగిన నీటి సంఘాల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఎన్నికల్లో నియోజకవర్గంలో మూడు ప్రాజెక్టులు ఉండగా మూడుకి మూడు కూటమి ప్రభుత్వం కైవశం చేసుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించాలి



సీతంపేట (చైతన్యరథం): గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఐటీడీఏ గేటు వద్ద నిరసన తెలిపారు. వానను సైతం లెక్క చేయకుండా ఆందోళన చేపట్టారు. గత కొన్ని రోజులుగా వీరు శాంతియుత నిరసన దీక్షలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లును నెరవేర్చాలని అడవితల్లి విగ్రహం వద్ద గొడుగులు వేసుకుని నిరసన తెలిపారు. టీఆర్‌టీయూతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పొరుగు సేవలు ఉద్యోగులు బి.గణేష్, భాగ్యలక్ష్మి, మోహన్‌రావు, రవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత హత్యాయత్నం భగ్నం... నిందితుల అరెస్ట్



పలాస (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా పలాస పట్టణ టీడీపీ అధ్యక్షుడు బడ్డ నాగరాజు హత్యాయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. బిహారుకు చెందిన గ్యాంగ్ సారథ్యంలో హత్య చేసేందుకు కుట్రపన్నగా.. పోలీసులు చాకచక్యంగా పట్టుకొని హత్యాయత్నాన్ని అడ్డుకున్నారు. జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి శనివారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో వివరాలు వెల్లడించారు. పలాస పట్టణ టీడీపీ అధ్యక్షుడు బడ్డ నాగరాజును హత్య చేసేందుకు చిన్నమడం గ్రామానికి చెందిన అంపోల్ శ్రీనివాసరావు బృందం అధ్వర్యంలో రూ.10 లక్షలకు సుపారీ ఇచ్చినట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. హత్య చేసేందుకు బిహార్ గ్యాంగ్ ద్వారా నిర్ణయం తీసుకుని రెండుసార్లు రెక్కీ నిర్వహించినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఏడుగురిని అరెస్టు చేశామని, మరో పదిమంది నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని పోలీసులు వివరించారు. నిందితుల నుంచి రివాల్వర్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన డీఎస్పీలు, ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## రైతులకు సహాయకారిగా నిలవండి




టెక్కలి (చైతన్యరథం): ప్రతి నీటిబొట్టు రైతులకు అందిం చేలా నీటిసంఘాల ప్రతినిధులు కృషి చేయాలని, రైతులకు సహాయకారిగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం పలాస, టెక్కలి, కోటబొమ్మాళి, పోలాకి వజ్రపుకొత్తూరు మండలాల్లోని నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు టీడీపీ నేతలతో మర్యాదపూర్వకంగా కలిశారు. అన్ని నీటి సంఘాలను టీడీపీ కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని, రైతుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. అభివృద్ధికి అవసరమైన నిధులు తాను సమకూ ర్చుతానని, రైతులకు ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో కింజరాపు హరివర ప్రసాద్, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లొడగల కామేశ్వరరావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు, జిల్లా కార్యనిర్వా హక కార్యదర్శి గాలి కృష్ణారావు, సీనియర్ కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, వంకల కూర్మారావు, దువ్వాడ హేమబాబుచౌదరి, బోయిన రమేష్, వెలమల కామేశ్వరరావు, గొనప నిరంజన్, నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ద్వారా జిల్లాకు పన్నెతెచ్చేలా పని చేయాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్య క్షుడు బోయిన రమేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వాయిగుండం... మోస్తరుగా వర్షాలు కురిసే అవకాశం

విశాఖ (చైతన్యరథం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. గడిచిన 6 గంటలుగా గంటకు 12 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోంది. ప్రస్తుతం విశాఖకు ఆగ్నేయంగా 430 కిలోమీటర్లు దూరంలో కేంద్రకృతమై ఉంది. చెన్నైకు ఈశాన్యంగా 480 కిలోమీటర్లు, గోపాలపూర్కు దక్షిణంగా 590 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వాతావరణశాఖ తెలిపింది. రాగల 12 గంటలపాటు ఇది తూర్పు ఈశాన్యం దిశగా కదులుతూ వాయుగుండంగా కొనసాగే అవకాశం ఉంది. ఆ తదుపరి క్రమంగా సముద్రంలోనే బలహీన పడే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది.



## పెదంకలాం ప్రాజెక్టు చైర్మన్‌గా గౌరునాయుడు ఏకగ్రీవం




బలిజిపేట (చైతన్యరథం): బలిజిపేట, వంగర మండలాల్లోని 8,250 ఎకరాలకు సాగునీరందిస్తున్న పెదంకలాం ప్రాజెక్టుకు నూతన చైర్మన్ శంబాన గౌరునాయుడు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెలుగు పథకం జిల్లా అధికారి వై.సత్యంనాయుడు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, మెజార్టీ సభ్యులు గౌరునాయుడు(పలగర)ను చైర్మన్‌గా ఎన్నుకొన్నారు. ఈ ప్రాజెక్టు ఉప చైర్మన్ మండల పెదపాపినాయుడు(నారాయణపురం), సభ్యులుగా చౌదరి రాధాకృష్ణ (చౌదరివలస), పెంకి రామ్మోహనరావు(పెదపెంకి), గుల్ల రఘు (అరసాద) ఎన్నుకోబడ్డారు. ప్రాజెక్టు చైర్మన్, ఉప చైర్మన్లను టీడీపీ నాయకులు మండల పరిషత్తు కార్యాలయంలో అభినందించి శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో జలవనరులశాఖ ఏఈ కవిత, టీడీపీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు బూరాడ రామ్మోహనరావు, ఎం. అప్పారావు, బంకపల్లి సింహాచలంనాయుడు, శంబాన రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సూచన మేరకు ప్రాజెక్టు పరిధిలోని ఆనకట్ట చివరిభూములకు సైతం సాగునీరందించేలా తన వంతు కృషి చేస్తామని, తనకు ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలందరికీ సొంతిల్లు కూటమి ప్రభుత్వ ధ్యేయం

**●నిరు పేదలకు కూడు... గూడు..గుడ్డ... ఇదే మా లక్ష్యం**

**●250 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నిరుపేదలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. 49వ డివిజన్ పరిధిలోని సింహాచలంనగర్ లో జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు టీడీపీ ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులతో కలిసి 250 మంది పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ లక్ష్యం ఎప్పుడూ పేదలకు మేలు చేయడమేనని, దీనిలో భాగంగానే 2014 నుంచి 2019 వరకూ టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్లను నిర్మించిందని, కాని తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఆ ఇళ్లను అర్హులకు ఇవ్వకుండా శిధిల స్థితికి చేర్చిందని మండిపడ్డారు. తాము పేదలకు నీడ ఇవ్వాలని చూస్తే వైసీపీ ఆ నీడ లేకుండా చేసేందుకు ప్రయత్నాలు చేసిందని, ఎన్నికల సమయంలో వైసీపీ ప్రబుద్ధుడు ఒకరు రాత్రికి రాత్రే పేదలను మోసం చేసేందుకు ఎందుకూ పనికి రాని 20 వేల పట్టాలు తయారు చేయించాడని మండిపడ్డారు. అవి నాలుక గీసుకునేందుకు కూడా పనికిరావని ప్రజలు కూడా గ్రహించారని అన్నారు. ఇంటి స్థలాల కోసం రైతుల నుంచి స్థలాలు కొనకుండానే ఇళ్ళ పట్టాలు అంటూ హడావిడి చేసి ప్రజలను మభ్యపెట్టారని, విమర్శించారు.

అందుకే ప్రజలు ఆ ప్రబుద్ధుడికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం సింహాచలం నగర్‌లోని సుమారు 250 మంది పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. గతంలో వీరికి స్థలాలు ఇవ్వగా వారి పట్టాలను రెవెన్యూ వారు హౌసింగ్ లోన్ నిమిత్తం వారి వద్దనే ఉంచారని, ప్రస్తుతం తీరిపోవడంతో సుమారు 250 మంది అర్హులకు పట్టాలు అందచేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు.

ఇదే ప్రాంతంలో గతంలో 390 మందికి పట్టాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఇళ్ళ పట్టాల కోసం పేదలు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వనవసరం లేదన్నారు. ఈ విషయంలో స్థానిక టీడీపీ, కూటమి నాయకులు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా గెలిచాక కూడా నిత్యం ప్రజల్లోనే తిరుగుతూ వారి సంక్షేమానికి కృషి చేసే యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నిజమైన ప్రజా నాయకుడని ప్రశంసించారు. ప్రజలతో మమేకమైన వారినే ప్రజలు అభిమానిస్తారు. అలాంటి నాయకత్వ లక్షణాలు వాసులో ఉన్నాయని అన్నారు. టీడీపీ, కూటమి ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని పేర్కొన్నారు. లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ అధ్యక్షతన, 49వ డివిజన్ ఇన్‌ఛార్జ్ దుత్తరపు గంగాధర్, అధ్యక్షులు నేమాలి శ్రీను సంయుక్త పర్యవేక్షణలో జరిగిన కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, నక్కా చిట్టిబాబు, మజ్జి రాంబాబు, వై శ్రీను, కొయ్యల రమణ, మరుకుర్తి రవి యాదవ్, దొండపాటి శంకరరావు, మాలే విజయలక్ష్మి, రుంకాని విజయ్, కోరుమిల్లి విజయశేఖర్, కొత్తల కిషోర్, జేసరి చిన్ని, సింహా నాగమణి అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గెలిచిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు అందజేత



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజక వర్గంలో ప్రధాన జలాశయమైన సుబ్బారెడ్డిసాగర్‌కి జరిగిన ఎన్నికల్లో చైర్మన్‌గా ఇళ్ళ అప్పారావు, వైస్ చైర్మన్‌గా బొల్లు సోమన్న దొర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ నీటి సంఘం ఎన్నికలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఎన్డీయే శ్రేణులతో కలిసి వెళ్ళి అభ్యర్థులతో నామినేషన్ దాఖలు చేయించారు. నామినేషన్ అనంతరం చైర్మన్, వైస్‌చైర్మన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికైన నీటి సంఘం సభ్యులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన సుబ్బారెడ్డి సాగర్ నీటి సంఘం పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్లను అభినందనించిన కూటమి నేతలు



కాకినాడ జిల్లా కాకినాడ కలెక్టరేట్‌లో గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా మురాలశెట్టి సునీల్ కుమార్, గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా తమలంపూడి సుధాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ప్రయత్నం

తాళ్లపూడి (చైతన్యరథం): రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకెళ్తాందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా శనివారం కొవ్వూరు నియోజక వర్గంలోని పీఆర్‌ఆర్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. కొవ్వూరు నియోజకవర్గంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 39 ప్రముఖ కంపెనీలు పాల్గొని తమకు అవసరమైన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నాయని తెలిపారు. దాదాపు 1500 మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. జాబ్ మేళాలో 600 ఎంపికైన వారు జీవితంలో స్థిరపడాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



# పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కడియం (చైతన్యరథం): రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, తూర్పు నుంచే తొలిఅడుగు పడనుందని గ్రామీణ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన కడియం మండలంలోని వేమగిరిలో తలపెట్టనున్న పర్యాటక అభివృద్ధికి కేటాయించిన స్థలాన్ని ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పర్యాటకాన్ని నిర్వీర్యం చేశారని, ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్, ఆశాఖ మంత్రి కందుల దుర్గేశ్ ముందుస్తు ప్రణాళికలతో వేగం పెంచారన్నారు.

రానున్న పుష్కరాల నాటికి ఈ ప్రాంతం రాష్ట్రంలో మరింత ఆహ్లాదకర పర్యావరణ ప్రాంతంగా పర్యాటకులతో కళకళలాడుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ పోసిబాబు, జిల్లా ఉద్యానశాఖ అధికారి దుర్గేశ్, నీటిపారుదలశాఖ ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రైతు చేతికి పగ్గాల కోసమే సాగునీటి సంఘాల ఎన్నికలు

**●ఎన్.టి.ఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్**



విజయవాడ (చైతన్యరథం): రైతు చేతిక పగ్గాల అందించడం కోసమే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురావమ్ వెల్లడిచారు. శనివారం ఎన్.టి.ఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలకు సంబంధించిన 17 మంది డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లతో ప్రత్యేక జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపాదనలు కోరగా సభ్యులందరు ఏకగ్రీవంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడుకు చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట వీరబాబును చైర్మన్‌గా, గన్నవరం నియోజకవర్గం బాపులపాడుకు చెందిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావును వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించిన విస్సన్నపేట సూపరింటెండింగ్ ఇంజనీరు ఆర్.శ్రీరామకృష్ణకు అభినందనలు తెలిపారు. అనంతరం నెట్టెం రఘురాం మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని నిర్వీర్యం చేసి... సాగునీటి సంఘాల వ్యవస్థను రద్దుచేసి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. 2014-2019లో జలవనరుల రంగానికి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 68వేల కోట్లు ఖర్చుపెట్టి 27 ప్రాజెక్టులు పూర్తిచేస్తే... అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రూ.32వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరం కూడా అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయిందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల ద్వారా రైతు పొలం నుంచి డ్యామ్ వరకు నీటి యాజమాన్యాన్ని రైతులకు అప్పగించిందని, వీటిని సద్వినియోగం చేసుకుని ఆయకట్టులోని చివరి ప్రాంతానికి సాగునీటిని తీసుకురావటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, దయ, శాంతికి యేసు క్రీస్తు మార్గదర్శి

**● ఆయన మార్గంలో నడిచి ఎదుటివారిని ప్రేమించాలి : తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కృష్ణ వెన్నెలా మహిళా సైసొటీ (కేవీఎంఎస్)లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న తంగిరాల సౌమ్య స్థానిక నేతలతో కలసి పేదలకు కొత్త బట్టలు, బెడ్ షీట్స్ తోపాటుగా న్యూట్రీషియన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. సర్వ మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినం అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# నిరాశ్రయులకు నీడనిచ్చిన సొసైటీ : పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): 'దివిసీమ ఉప్పెన సమయంలో నిరాశ్రయులకు నీడ కల్పించిన ఈ సొసైటీ నిర్మాణాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాం.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలోని రెడ్డిపాలెం లో గల సుమారు నాలుగు ఎకరాలలో నిర్మితమైన క్రైస్తవ మిషనరీ స్థలంలో రెండు రోజుల క్రితం జరిగిన అక్రమ కుల్చివేతలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పందించిన పెమ్మసాని స్థానిక క్రైస్తవ నాయకులతో కలిసి ఘటనా స్థలాన్ని శనివారం పరిశీలించారు. ఘటనపై వివరాలను అడిగి తెలుసుకుని, తగు నిర్ణయం తీసుకుంటామని సొసైటీ నిర్వాహకులకు ఆయన చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ నిర్మాణాలన్నీ స్థానిక క్రైస్తవుల కష్టంతో నిర్మించిన జరిగినవేనని, ఇలాంటి స్థలాన్ని సొసైటీ నిబంధనల ప్రకారం ప్రైవేటు వ్యక్తులకు అమ్మే అవకాశం లేదన్నారు. కేవలం ఇతర ట్రస్టులకు మాత్రమే అందజేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఒకవేళ క్రయవిక్రయాలు నిజంగా ఏమైనా జరిగి ఉంటే అది చట్టపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప, క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని, క్రిస్మస్ సమయంలో ఇలా ఎవరికి చెప్పకుండా, అర్ధరాత్రి నిర్మాణాలను పగలగొట్టడం విపరీత చర్య అని వివరించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల ఇమ్మానియేల్, కార్పొరేటర్ శ్రీరామ్ మూర్తి, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

పోలంపల్లి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గుమ్మడిదుర్రు గ్రామ నీటి సంఘం అధ్యక్షులు పొన్నం బాలాజీ, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్లగిరి నీటి సంఘం అధ్యక్షులు చిట్లూరి మౌలేశ్వరరావును జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్(తాతయ్య) శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణమూర్తి, తోట నాగమల్లేశ్వరరావు, యార్లగడ్డ విశ్వనాథం, పొన్నం నరసింహారావు, పద్మాల వెంకటేశ్వర్లు, నలజాల రాజు, బత్తినరవి, గాడిపర్తి శ్రీనివాసరావు, వేల్పుల బిక్షాలు, దేవినేని శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, ఉప్పుకొండూరు గురుప్రసాద్, మల్నీడి ప్రసాద్, మన్నేపల్లి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఓటమిని కూడా గెలుపుగా మలుచుకోవాలి

●మహోన్నత వ్యక్తులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలి



గన్నవరం (చైతన్యరథం): హనుమాన్ జంక్షన్ స్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన జెఎంజె జూనియర్ మహిళ కళాశాల నందు పేరెంట్స్ మీటింగ్ హాల్ భవనాన్ని గన్నవరం శాసనసభ్యులు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి దంపతులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ... సొంత నిధులతో పేరెంట్స్ వెయిటింగ్ హాల్ నిర్మాణం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఓటమిని కూడా గెలుపుగా మలుచుకోవాలని సూచించారు. తాను గతంలో 0.01 పర్సెంట్ ఓట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికీ ఓటమికి కుంగిపోకుండా మళ్ళీ ఇక్కడి నుండే గెలిచానని అన్నారు. గన్నవరం చరిత్రలోనే ఎప్పుడు లేనివిధంగా అత్యధిక మెజారిటీతో ప్రజలు తనను గెలిపించారని అన్నారు. మహోన్నత చరిత్ర కలిగిన చరిత్ర కృష్ణ జిల్లాకు ఉందని జిల్లా చరిత్రను లిఖించాల్సిన అవసరం ఉందన్నారు. మహోన్నత వ్యక్తులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

త కెడిడిసి బ్యాంక్‌లో 13 నెలలు చైర్మెన్‌గా పనిచేశానని దేశంలోనే మొదటి స్థానంలో బ్యాంకును నిలిపానని అన్నారు. చదువుకున్న స్కూల్‌కే చీఫ్‌గెస్ట్‌గా వచ్చేలా విద్యార్థులు శ్రమించాలని అదే నిజమైన విజయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో 30 వేలకు పైగా ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. 420 కంపెనీలు ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ దశ-దిశ మార్చే విధంగా నిత్యం తాను శ్రమిస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి బలవర్ధన్‌రావు, జనసేన గన్నవరం ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి రమేష్, టీడీపీ నాయకులు అట్లూరి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, బెత్తం శ్రీనివాసరావు, పావులూరి రాముడు, నరసింహారావు, నితీష్ కుమార్, మొవ్వ వేణుగోపాల్, కాటూరి విజయభాస్కర్, వద్దే శివనాగేశ్వరరావు, కడగల శ్రీనివాసరావు, కొమిరిశెట్టికుమార్, గార్లపాటి రాజేశ్వరరావు కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రజకులకు రాజకీయ ప్రాధాన్యం : గళ్కా మాధవి



మంగళగిరి (చైతన్యరథం): రజకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించిన ఘనత టీడీపీదేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్కా మాధవి పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి బీసీ - రజక నాయకుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే గళ్కా మాధవి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గళ్కా మాధవి మాట్లాడుతూ... రజకుల సంక్షేమానికి ఎన్నో విధాలుగా టీడీపీ కృషి చేసిందని, ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని, అధ్యయన కమిటీ వేసిందన్నారు. దోబీ ఘాట్‌లు, ఉచిత విద్యుత్, ఆదరణ ద్వారా పనిముట్లు అందజేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు.

రజకులకు చట్ట సభల్లో రాజకీయ ప్రాధాన్యం కల్పించింది చంద్రబాబునాయుడేనని, ఆయన రజకుల ఆత్మీయ బంధువని, రజకులు, దూదేకులు, నాయి బ్రాహ్మణులు వంటి సాంప్రదాయవృత్తుల వారికి జీవనోపాధిని పెంచటానికి ఆర్థిక సహాయం చేయాలని బడ్జెట్‌లో నిధులు కేటాయించారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వం రజకులకు స్వర్ణయుగమని ఎమ్మెల్యే గళ్కా మాధవి పునరుద్ఘాటించారు. ఈ ఆత్మీయ సమావేశానికి రజక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు సంతోషమే చంద్రబాబు ఆశయం

●నరసరావుపేటలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం

●పాల్గొన్న జీవీ, ప్రత్తిపాటి, చదలవాడ, యరపతినేని, జూలకంటి



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతిరైతు కుటుంబం సంతోషంగా ఉండాలని, ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే సీఎం చంద్రబాబు ఆశయమన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకు కావాల్సిన సమృద్ధిగా నీరు, రైతులకు గిట్టుబాటు ధరలు, ఇతర సౌకర్యాలు, సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. నరసరావుపేట భువనచంద్ర టౌన్‌హాల్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, తెలుగుదేశం పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, తితిదే పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కాంతారావు, వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణిని నేతలంతా ఘనంగా సత్కరించారు. తర్వాత మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ 2047 కల్లా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకోసం 60%మంది వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రంలో రైతులకు నీటి భద్రత కల్పించాల్సి ఉంది. పోలవరంతో పాటు 6 ప్రధాన ప్రాజెక్టుల్ని శరవేగంగా పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన నీటిసంఘాల నాయకులు ఆయకట్టులో ప్రతి చివరి ఎకరాకు సక్రమంగా నీళ్లందేలా పర్యవేక్షించాలని సూచించారు. వారు కష్టపడి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, రైతుల కోసం చేసిన మంచి పనులను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసు కుని వెళ్లాలన్నారు. ఇదే సమయంలో అయిదేళ్ల జగన్ పాలనలో ఒక్క కాలవ కూడా బాగు చేయలేదు, ఒక్కదానిలో కూడా పూడిక తొలగించలేదని మండిపడ్డారు . రైతులకు ఉపయోగపడే ఒక్క పనీచేయకుండా గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతు ఆత్మహత్య ల్లో రాష్ట్రాన్ని దేశంలో నే అగ్రస్థానంలో నిలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అడ్డుకున్న గోదావరి పెన్నా అనుసంధానాన్ని త్వరలోనే పూర్తి చేసి 9.61 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేస్తామన్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లాలతో పాటు రాయలసీమకు కూడా నీళ్లు ఇస్తామన్నారు. చంద్రబాబు సహకారంతో బొల్లాపల్లి రిజర్వాయర్ కూడా వచ్చి తీరుతుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు. వరికెపూడిశెల ప్రాజెక్టుపైనా ఎమ్మెల్యేలు, ఎంపీలంతా సీఎంతో మాట్లాడామని, అది కూడా పూర్తి చేసుకుంటామన్నారు.

# మహిళా శక్తికి - సాధికారతకు నిలువెత్తు సాక్ష్యం నారా బ్రాహ్మణి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, కమ్యూనికేషన్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి, హెరిటేజ్ సంస్థ డైరెక్టర్, బసవతారకం ఆస్పత్రి ట్రస్టు బోర్డు సభ్యురాలు నారా బ్రాహ్మణి పుట్టిన రోజు వేడుకలను కృష్ణా జిల్లా టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ తరపున బ్రాహ్మణికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ... యువ వ్యాపారవేత్తగా ఆమె దేశం అంతటా హెరిటేజ్ సంస్థను విస్తరిస్తూ, వ్యాపార రంగంలో తన సత్తాను చాటుతూ, దేశ విదేశాల్లో "నందమూరి" కుటుంబం పేరును - ఇటు "నారా"కుటుంబం పేరును నిలబెడుతున్నారని కొనియాడారు. కర్తవ్య దీక్ష - కార్యదక్షతలకు నిలువెత్తు నిదర్శనంగా నారా బ్రాహ్మణి నిలుస్తారని, ప్రతి నిర్ణయంలో ఓర్పు, నేర్పు - సహనం పాటిస్తూ, వివాదరహితురాలిగా ఆమె ఎంతో ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, ఆమె నిండు నూరేళ్ళు భోగ భాగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తుల తూగాలని ఆకాంక్షించారు. మహిళా పారిశ్రామికవేత్తగా తనను తాను నిరూపించుకుంటున్న నారా బ్రాహ్మణి మహిళా శక్తికి, సాధికారతకు చిరునామాగా నిలిచారన్నారు. ఇలాంటి వ్యక్తిత్వం కలిగిన ఘనత నారా నందమూరి కుటుంబాలకు మాత్రమే దక్కుతుందని గురుమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్1 కోఆర్డినేటర్ పూతి కోటేశ్వరరావు, జోన్ 5 కోఆర్డినేటర్ నరసింహులు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సింగం వెంకన్న, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయండి

- ప్రతి పథకాన్ని గ్రామాలకు చేరువ చేయాలి
- దిశ సమావేశాలతో జిల్లా అభివృద్ధికి ప్రణాళిక
- పార్లమెంటు సభ్యుడిగా జిల్లా ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత
- పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేసుకోవడమే ఈ దిశ సమావేశం ముఖ్య ఉద్దేశంగా ఎంపీ చెప్పారు. జిల్లా అభివృద్ధి ప్రణాళిక, ప్రభుత్వశాఖల మధ్య సమ్వనయంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడానికి ప్రతి మూడు నెలలకొకసారి ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం 67 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి పథకం ప్రయోజనాన్ని మన జిల్లా ప్రజలకు అందించడం, జిల్లా అభివృద్ధికి కృషి చేయడం పార్లమెంటు సభ్యుడిగా తన బాధ్యత అని వేమిరెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు ఆయన ప్రధానంగా ఈ కమిటీ సమావేశంపైనే తనతో ప్రస్తావించారని, జిల్లాలో ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని తనతో చెప్పారన్నారు. గుజరాత్‌లో కేంద్ర జలశక్తి మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని తన పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని, ఒకసారి ఆ నియోజకవర్గాన్ని సందర్శించి అధ్యయనం చేయాలని ప్రధాని సూచించినట్లు ఎంపీ చెప్పారు. జిల్లాస్థాయి అధికారులందరూ కూడా తమశాఖల పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా ప్రజలకు చేరువ చేయడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులకు ఎటువంటి ఇబ్బంది లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందుతాయని ఎంపీ చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల పరిష్కారానికి పది పార్లమెంటు నియోజకవర్గాలను ఒక సీనియర్ కేంద్ర మంత్రికి కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలోని మారుమూల గ్రామానికి కూడా రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా నిర్మిస్తున్న అన్ని గృహాలను కూడా పేదలకు ఉపయోగపడేలా త్వరగా నిర్మించాలన్నారు. జల్‌జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, భేటీ బచావో భేటీ పడావో, పిఎం పోషణ (మిడే డే మీల్స్), జనని సురక్షి యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, కస్తూర్బగాంధీ బాలికల విద్యాలయాలు, సామాజిక పింఛన్లు, ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ మొదల్కైన పథకాలను సక్రమంగా వినియోగించుకునేందకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు.

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూసార పరీక్షల ఫలితాలను రైతులకు అర్థమయ్యేలా వివరించడం లేదని, పరీక్షలు చేసిన తర్వాత భూమి లోటుపాట్లను రైతుకు వివరించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సత్యవాణికి సూచించారు. అంగన్వాడి సాక్ష్యం పథకంపై ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని, ఎంపిక చేసిన అంగన్వాడి కేంద్రాల వివరాలను తెలపాలని ఐసిడిసిఎస్ అధికారికి సూచించారు.

### ఆరోగ్యశ్రీ తరహాలో ప్రధానమంత్రి ఫసల్ బీమా

కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తరహాలో ప్రధానమంత్రి ఫసల్ బీమా ను అమలు చేయాలని, ఒక హెక్టారుకు రూ 420 ప్రీమియం చెల్లించడం రైతుకు కష్టతరంగా ఉందని, ఈ ప్రీమియంను కూడా కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలు ఎంతో ప్రాముఖ్యత గలవని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం విలువను తెలిసేలా ప్రతి అంగన్వాడి కేంద్రంలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాను ఒక యూనిట్ గా తీసుకుని వర్షాలకు నీరు చేరుతున్న అంగన్వాడీ కేంద్రాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రావెల్ తో పూడ్చించే కార్యక్రమాన్ని చేపట్టేలా ఆలోచన చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ప్రహరీ గోడ లేని పాఠశాలను గుర్తించి గోడలు నిర్మించాలని కోరారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతి గదినే తరగతి గదిగా వినియోగించుకుంటూ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సరిపడినన్ని అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తొలుత వ్యవసాయం, ఐసిడిఎస్, వైద్యం, గృహ నిర్మాణం, సమగ్ర శిక్ష, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, డి ఆర్ ఏ, డ్వామా తదితర శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు, జడ్పీటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఆర్ డి ఏ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, సుశీల, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీఈవో బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, పంచాయతీ రాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, డిప్యూటీ డిఎంహెచ్వో ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

# కాకిలా అరవడమే కాకాణి పని



- కనుపూరు కాలువలో పడవలతో పూడికతీసి
- ఉమ్మడి ఏపీలోనే కొత్త చరిత్ర సృష్టించిన ఘనుడు
- పొదలకూరు మండలాన్ని సోమశిల దక్షిణకాలువ, కండలేరు ఎడమకాలువ లిఫ్ట్‌తో సస్యశామలం చేసిన ఘనత సోమిరెడ్డిదే
- మొన్నటి ఎన్నికల్లో ప్రజల తీర్పును జీర్ణించుకోవాలి
- నీచరాజకీయాలను వదలాలి.. హుందాగా నడుచుకోవాలి
- వైసీపీ నేతలకు టీడీపీ నేత హితవు

సర్వేపల్లి (చైతన్యరథం): ఆరు కోట్ల రూపాయలతో ఇరిగేషన్ కాలువల మరమ్మతులు జరిగితే రూ.20 కోట్ల అవినీతి జరిగిందనడం కాకాణిగోవర్ధన్ రెడ్డి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు ధ్వజమెత్తారు. నిజం చెప్పితే ఏదో జరిగిపోతుందనే శాపంతోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి అబద్ధాలతో కాలం గడిపేస్తున్నాడన్నారు.

పొదలకూరు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు మాట్లాడారు.భగవంతుడి దయతో జిల్లాలోని ప్రధాన జలాశయాలతో పాటు సాగునీటి చెరువులన్నీ జలకళ సంతరించుకున్నాయన్నారు.రాష్ట్ర స్థాయిలో నీటి పారుదల మీద సంపూర్ణ అవగాహన, నీటి యాజమాన్యంలో అనుభవం ఉన్న నాయకుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతి ఎకరాలో పంటలు పండించాలని ఆయన కంకణం కట్టుకున్నారు తమ నాయకుడు ప్రతి క్షణం రైతుల శ్రేయస్సును కోరుకుంటూ వారికి ఉపయోగపడే పనులు చేయిస్తున్నారన్నారు. సేద్యపు పనుల్లో నిమగ్నమై అన్నదాతలు ఆనందంగా ఉండటంతో మాజీ ఎమ్మెల్యే కాకాణికి నిద్రపట్టడం లేదన్నారు. వైసీపీ హయాంలో తాను రైతులకు పుష్కలంగా నీళ్లు అందించలేకపోయాదన్నారు. ఇప్పుడు సోమిరెడ్డి ఎందుకు ఇవ్వాలని కాకాణి రగిలిపోతున్నాడన్నారు. కాకాణి డొల్ల మాటల ప్రచారాలు విని పల్లెల్లో రైతులే నవ్వుకుంటున్నారన్నారు. నిజం మాట్లాడితే ఏదో జరిగిపోతుందనే శాపం వల్ల కాకాణి ఒక్క మాట నిజం చెప్పడం లేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సాగునీటి కాలువల మరమ్మతులకు రూ.6 కోట్లు మంజూరైతే సోమిరెడ్డి రూ.20 కోట్లు దోచేశారని అనడం ఆయనకు తలకాయ పని చేస్తుందా అనే అనుమానం తలెత్తుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిండా నీళ్లు పారుతున్న కనుపూరు కాలువలో పడవలు పెట్టి పూడిక తీసినట్టు చూపి కోట్లు భోంచేసిన పెద్దమనిషి కాకాణి అన్నారు.

అవినీతిని కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తి కాకాణి రైతులు సంతోషంగా ఉండటం చూడలేక నిత్యం కా...కా...కా..కా అంటూ కాకి అరిచినట్టు అరుస్తున్నాడన్నారు. పొదలకూరు మండలం చెన్నారెడ్డిపల్లిలో నీళ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్నట్టు అవినీతి పత్రిక సాక్షిలో వార్త రాయించుకున్నారన్నారు. వైసీపీ అడ్డా అయిన చెన్నారెడ్డిపల్లికి మీడియా మిత్రులతో కలిసి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పొదలకూరు మండలంలోని మెట్ట ప్రాంతమైన చెన్నారెడ్డిపల్లి, నావూరుపల్లి, నావూరు, భోగసముద్రం, అమ్మవారిపాళెం తదితర గ్రామాల రైతులు గతంలో సాగునీరు పారి ఎరగరన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తనకున్న అనుభవంతో సోమశిల దక్షిణ కాలువ, కండలేరు ఎడమకాలువ లిఫ్ట్ తెచ్చి పొదలకూరు మండలాన్ని డెల్టాగా మార్చారన్నారు. పొదలకూరు మండలం వ్యాప్తంగా వరి పండుతుందంటే అందుకు కారణం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డేనని అన్నారు. ఎమ్మెల్యేగా, మొన్న మంత్రిగా వెలగబెట్టిన కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్యాకేజీల పేరుతో భోంచేయడం తప్ప ఆ ప్రాజెక్టుల బాగు కోసం కాసింతైనా కృషి చేశారా అని నిలదీశారు. సోమశిల దక్షిణ కాలువ 7ఆర్ లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పూడికతీశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తట్టమట్టి ఎత్తిపోయలేదన్నారు. గత ఐదేళ్లూ చెన్నారెడ్డిపల్లిలోని వైసీపీ నాయకులు చెరువులను ఆధాయ వనరుగా మార్చుకున్నారు. ఇప్పుడు దోచుకోవడం వారికి సాధ్యం కాకపోయే సరికి తమ ఊరి అల్లుడితో సాక్షిలో వార్తలు రాయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చెన్నారెడ్డిపల్లిలో వైసీపీ నేతలు ఐదేళ్ల పాటు సాగించిన అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## గూడూరులో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



గూడూరు (చైతన్యరథం): గూడూరు పట్టణంలోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడూరు శాసనసభ్యుడు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ వేడుకలల్లో భారీ సంఖ్యలో వివిధ చర్చి ఫాథర్‌లు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి మంత్రి సతీమణి పరామర్శ

## అండగా ఉంటామని హామీ



రాయచోటి (చైతన్యరథం): పార్టీకి కార్యకర్తలే బలం. అలాంటి కార్యకర్తలకు కష్టం వచ్చినపుడు నాయకుడు స్పందిస్తే ఆ బలం మరింత పటిష్టమవుతంది. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఈ విషయంలో మంత్రి మండిపల్లితో పాటు ఆయన సతీమణి కూడా ముందున్నారు. ఇటీవల రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో నివాసముంటున్న మంత్రి మండిపల్లి వీరాభిమాని ఆంజనేయ రెడ్డి ప్రమాదానికి గురవ్వడంతో కాలు విరిగింది. సమాచారం తెలిసి మంత్రి సతీమణి హరితమ్మ, టీడీపీ యువ నాయకులు మౌర్యరెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డితో కలిసి శనివారం ఆంజనేయ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా హరితమ్మ వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమను పరామర్శించడానికి వచ్చిన మంత్రి సతీమణికి ఆంజనేయరెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నుడాలో నిర్ణీత వ్యవధిలోనే నిర్ణయాలు

**అన్నీ బాగుంటే 24 గంటల్లోనే లేఔట్లకు అనుమతులు - మంత్రి నారాయణ సాయంతో కార్యాచరణ ప్రణాళిక - నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి**

- ప్లానింగ్, ఇంజనీరింగ్, అకౌంట్ విభాగాల
- అధికారులతో నుడా చైర్మన్ హెూదాలో తొలిసారి సమావేశం
- ప్రైవేట్ భాగస్వామ్యంతో నుడా తరుపున లేఔట్లు
- యజమానులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- నుడా అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తే ఇబ్బందులు తప్పవు
- పంచాయతీ సెక్రటరీలకు నిబంధనలపై అవగాహన కల్పించాలి
- ఔటర్ రింగ్ రోడ్డుపై ఆరా



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (నుడా) పరిధిలో వేసే లేఔట్లకు 24 గంటల్లోనే అనుమతులు వచ్చేలా అధికారులు పనిచేయాలని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు.. అవినీతి రహిత పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నుడా ఆఫీసులోని తన ఛాంబర్‌లో ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నుడా పరిధిలో లేఔట్లను అభివృద్ధి చేసి ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు లేఔట్ల యజమానులకు 24 గంటల్లోపే అనుమతులు ఇవ్వాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్స్ వేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో పంచాయతీ సెక్రటరీ అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.. గతంలో తాను చైర్మన్ గా ఉన్న సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మంత్రి నారాయణ సహకారంతో ఔటర్ రింగ్ రోడ్డు అంశంలో సీరియస్‌గా దృష్టి సారించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ నెల్లూరును సహకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. పొంగూరు నారాయణ ప్రత్యేక శ్రద్ధతో పార్కులను డెవలప్ చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం కనీసం వసతులు కూడా కల్పించలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతులు లేక మూలన పడ్డ పార్కులకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా గ్రీనరీని పెంపొందిస్తామని అయన అన్నారు. అల్పాదాయ లేవుట్స్ స్థితిగతులను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్థంగా ఆర్టీసీ బస్టాండ్
## అసహనానికి గురైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**మంత్రికి ఫోన్ చేసి వివరించిన ఎమ్మెల్యే**



శ్రీకాళహస్తి, (చైతన్యరథం) పట్టణంలోని ఆర్టీసీ బస్సు ప్రాంగణాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండు పెచ్చులూడిపడి ప్రమాదకరంగా కనిపించింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు కండక్టర్లకు అక్కడ పనిచేసే వారికి, ప్రయాణికులకు కనీస వసతులు లేకపోవడంతో ఎమ్మెల్యే అసహనానికి గురయ్యారు. బాత్రూములు లేకపోవడం చూసి వెంటనే సంబంధిత మంత్రికి ఫోన్ చేసి మాట్లాడి వెంటనే మరమ్మతు పనులు మొదలు పెట్టాలని కోరడం జరిగింది దానికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులను పంపిస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

**- టీడీపీ నేత నూకరాజు మదన్‌కుమార్ రెడ్డి**



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ 19వ డివిజన్ నేత నూకరాజు మదన్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆయన జన్మదిన వేడుకలను నెల్లూరు నగరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరాజు మదన్ కుమార్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అనిల్ గార్డెన్స్ సమీపంలోని పార్కు వద్ద పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్‌లో అన్నదానం ఏర్పాటు చేశారు గీతామయి, వాత్సల్య ఆశ్రమాల్లో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతల మాట్లాడుతూ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బిల్డర్ మల్లు శ్రీనివాసులు రెడ్డి, కాయల మధు, కాకు మురళి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మల్లి, రఘురాం రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ రాక్షసుడితో లోపాయికారీ ఒప్పందమా

**అలా అనడం బాధగా ఉంది : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల**

- తప్పులు చేసిన వారి అంతు తేలుస్తాం
- వైసీపీ అరాచకాలను వదిలే ప్రసక్తే లేదు
- మనసును గాయపరిచే కథనాలు రాయకండి



శ్రీకాళహస్తి (చైతన్యరథం): ప్రతిపక్షంలో కేసులు పెట్టించుకుని రాక్షసుడితో పోరాటం చేశాం. ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుంచే వైసీపీ అరాచకాలపై కొరడా ఝుళిపిస్తున్నా. అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతూ వైసీపీ అక్రమాలను వెలికితీస్తున్నా. తప్పులు చేసిన మాజీ ఎమ్మెల్యేతో సహా పలువురు వైసీపీ నాయకులపై కేసులు నమోద య్యాయి. అక్రమణలను గుర్తించి ఆ కట్టడాల తొలగింపు చర్యలు చేపట్టా. ఇలా వైసీపీ అరాచక, అక్రమాలపై చర్యలు తీసుకుంటుంటే ఆ రాక్షసుడితో రాజీపడినట్లుగా ఆరోపణలు చేస్తూ కథనాలు రావడం మనస్సును గాయపరుస్తోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ రాజ్ అతిథి గృహంలో శనివారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావే శంలో మాట్లాడుతూ తనపై వేసిన నిందలు కష్టంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా రాజీవ్ నగర్ కాలనీలో వైసీపీ అక్రమ కట్టడాల తొలగింపు చర్యలు చేపట్టామని చెప్పారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసి ఆదాయాన్ని గణనీయంగా పెంచుతూ వస్తున్నామని తెలిపారు. స్వర్ణముఖి నది ఒడ్డున రోడ్డును ఆక్రమించి చేసిన కట్టడాల తొలగింపునకు పూనుకుంటే మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హంగామా సృష్టించి అధికారులపై బూతు పురాణంతో చిందులేసిన ఘటనపై కేసు కూడా నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. దక్షిణ కైలాసనగర్‌లో మాజీ ఎమ్మెల్యే బావమరిది దౌర్జన్యంగా ఆక్రమించుకున్న భూమిని సంబంధిత వ్యక్తులకు ఇప్పించిన విషయాన్ని తెలియజేశారు. రేణిగుంట మండలంలో ఏకంగా 142 అక్రమ కట్టడాలను ఒకే రోజు తొలగించామని చెప్పారు. ఇవేకాకుండా మున్సిపల్ పరిధిలో పలు అక్రమ కట్టడాలను గుర్తించామని అయితే ఇది వరకు పనిచేసిన కమిషనర్ రమేష్ బాబు వారిని జాగ్రత్త పరచి కోర్టుకు వెళ్లేలా చేశారని తెలిపారు. దీనివల్ల ఆ అక్రమ నిర్మాణాల కూల్చివేత ఆగిందన్నారు. వైసీపీ ఆక్రమాలను ఏ ఒక్కటీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ ఆరు నెలల కాలంలో వైసీపీ చేసిన అక్రమాలన్నింటిని గుర్తించి నివేదికను రూపొందించామని వివరించారు. ఇలా వైసీపీ అరాచకాలను వెలికి తీస్తూ.. కొరడా ఝుళిపిస్తుంటే మాజీ ఎమ్మెల్యేతో రాజీపడినట్లు వార్తలు రావడం బాధాకరమన్నారు. కోర్టు కేసులు అడ్డంకిగా మారితే దానికి కారణం లోపాయికారీ ఒప్పందం అనడం కష్టంగా ఉందన్నారు. నీతినిజాయితీగా పనిచేయడం నేర్చుకున్నా. అటువంటి కుటుంబంలో నే నేను పుట్టాను తప్పులు చేయనని స్పష్టం చేశారు. తమ పెద్దలు సంపాదించిన డబ్బులు, ఆస్తులు ఉన్నాయి.. నాకు స్వయంగా వ్యాపారాలు ఉన్నాయి ఒకరి వద్ద చేయిచాచి తీసుకుని తప్పులు చేసేంత దిగజారుడుతనంతో వ్యవహరించే స్థితిలో లేనని చెప్పారు. తాను తప్పులు చేస్తే నిర్భయంగా వార్త కథనాలు ప్రచురించండి.. ప్రసారం చేయండి.. బాధపడను సరిదిద్దుకుంటానన్నారు. కానీ చేయని తప్పులు చూపి నిందలు వేసి మాత్రం బాధపెట్టొద్దన్నారు. మనసులు గాయపరచే విధంగా వక్రీకరించడం చాలా కష్టమనిపిస్తోందన్నారు. పత్రికా ప్రతినిధులకు చేతులు జోడించి నమస్కరిస్తున్నా చేయని తప్పులు అపాదించి నిజాయితీని కించపరచవద్దని వేడుకుంటున్నాన న్నారు. అప్పుడూ చెప్పా ఇప్పుడూ చెబుతున్నా వైసీపీ అరాచాకాలపై ఉక్కుపాదం మోపాం.. తప్పులు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు పూర్తయిన తర్వాత మళ్లీ మీడియా ముందుకొచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ భూఆక్రమణల వివరాలను వెల్లడిస్తానని చెప్పారు. కష్టపడి పనిచేస్తున్నా ప్రోత్సహిస్తే మరింత ఉత్సాహంగా ముందుకు పరుగులు తీస్తామని.. లేనిపోని నిందలేని నిరుత్సాహ పరచి అటంకాలు సృష్టించవద్దని కోరారు.

## పలమనేరులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

- భగవంతుడు చూపిన బాటను అనుసరించాలి
- మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

పలమనేరు, (చైతన్యరథం): పలమనేరులో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పలమనేరు మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ సునీత నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్యాండిల్ వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భగవంతుడు చూపిన మార్గాన్ని అనుసరించి పక్కవారికి సాయం చేస్తూ ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచంలోనే భారతదేశం గొప్పదని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అంతకు ముందు స్థానిక పాస్టర్లు క్రిస్మస్ ప్రాముఖ్యతను క్రీస్తు జననం గురించి తెలియజేశారు. ఇక చివరిగా నిస్వార్ధంతో నిత్యం సేవలందించే స్థానిక మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు



ఎమ్మెల్యే చేతుల మీదుగా బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు తాసిల్దార్ ఇన్బనాథన్, కమిషనర్ రమణారెడ్డి, సీఐ నరసింహ రాజులతో పాటు పలువురు కౌన్సిలర్లు సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర గౌడ,సుబ్రహ్మణ్యం గౌడ్, గిరిబాబు, బ్రహ్మయ్య, ఖాజా,చాంద్బాషా, మదన్, శ్రీధర్, చిన్ని, సుధాకర్, శీనా, సుబ్బు, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్లో మంత్రి ఆకస్మిక తనిఖీ



## వసతులు, పరిశుభ్రతపై ఆరాతీసిన మంత్రి సవిత

పుట్టపర్తి, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నంలోని ఎంజీపి బాలికల పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ అంతా కలియ తిరిగారు. అన్ని గదులను బాత్‌రూములు సహా మంత్రి పరిశీలించారు. విద్యార్థులను కలసి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును, హాస్టల్ భోజన సదుపాయం గురించి ఆరా తీశారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. హాస్టల్‌ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టల్‌లో దోమల బెడద ఎక్కువ ఉందని విద్యార్థులు తెలియచేయగా ప్రతి రోజు అన్ని హాస్టల్‌లోను పాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.

**వార్డెన్‌పై మంత్రి సవిత ఆగ్రహం**

అనంతరం బుక్కపట్నం లోని బీసీ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని గదిలో అపరిశుభ్రంగా ఉండడంతో వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి హాస్టల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు జ్వరం తలనొప్పి వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. హాస్టల్లోకి ఎట్టి పరిస్థితులలోను బయట ఆహారాన్ని అనుమతించొద్దు అన్నారు . అనంతరం స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.







టీబీపీ ఎల్.ఎల్.సీ, గాజులదిన్నె సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

## విజేతలకు రాఘవేంద్రరెడ్డి, సోమిశెట్టి అభినందనలు

కర్నూలు, (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం తుంగభద్ర ప్రాజెక్ట్ ఎల్లెల్సీ చైర్మన్‌గా మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన పి.టిప్పు సుల్తాన్ ఉపాధ్యక్షుడిగా ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన బొయగడ్డ హుస్సేన్ సహెబ్, గాజులదిన్నె ప్రాజెక్ట్ చైర్మన్‌గా కోడుమూరు నియోజకవర్గానికి చెందిన కె.ఇ.మల్లికార్జున గౌడ్ ఉపాధ్యక్షుడిగా పత్తికొండ నియోజకవర్గానికి చెందిన కొడిదెల చిన్న మద్దయ్య, టీసీలు, డీసీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి మంత్రాలయం నియోజకవర్గం పార్టీ ఇంచార్జి, ఎన్ రాఘవేంద్ర రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, చైర్మన్‌లు, ఉపాధ్యక్షులను పూల మాల వేసి శాలువాతో సత్కరించారు.



బైరవాని తిప్ప ప్రాజెక్టు చైర్మన్‌గా కాలువ నాగరాజు, వైస్ చైర్మన్‌గా సుభాన్‌లు ఎన్నికయ్యిన సందర్భంగా వారికి రాయదుర్గం శాసన సభ సభ్యుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు, తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అభినందనలు తెలియజేశారు. నిత్యం రైతు బాగు కోసం కృషి చేయాలని విజేతలకు సూచించారు.





# బసవతారకం ట్రస్ట్ సేవలు అనితరసాధ్యం

- మాజీమంత్రి భూమా అఖిలప్రియ
- శిబిరం నిర్వహించిన తానా అధ్యక్షుడికి అభినందనలు
- కేన్సర్‌పై పోరాడతానని ప్రకటన
- పరిష్కారానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వెల్లడి





ఆళ్లగడ్డ, (చైతన్యరథం): సిరివెళ్ల మండలం రాజనగరం గ్రామంలో తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ ఆధ్వర్యంలో బసవతారకం హాస్పిటల్ బృందంతో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంప్‌లో ముఖ్యఅతిథిగా మాజీమంత్రి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. అఖిలప్రియ మాట్లాడుతూ బసవతారకం ట్రస్ట్ సేవలు అనితరసాధ్యమని పేర్కొన్నారు. పజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల కోసం అని చెప్పి ఈ మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసిన తానా అధ్యక్షుడు శృంగారపు నిరంజన్ కి ధన్యవాదాలు తెలిపారు. తాను ఎలక్షన్లో ప్రచారానికి తిరిగేటప్పుడు ప్రతి ఒక ఇంటికి వెళ్ళానన్నారు. అక్కడ ఎవరో ఒకరు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. గ్రామస్థాయిలో కూడా ఇలాంటి మంచి మెడికల్ క్యాంపు పెట్టి ప్రజల కు ఉచితంగా సేవ చేస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. గతంలో తాను మినిస్టర్‌గా ఉన్నప్పుడు మోకాళ్ళ నొప్పులకు ఉచితంగా వైద్యం చేపించుకోవడానికి వేల మందికి లెటర్లు ఇచ్చానన్నారు. ఇప్పటి కాలంలో చిన్న వయసు వారికే మోకాళ్ళ నొప్పులు జబ్బులు రావడానికి కారణం ముఖ్య ఉద్దేశం తాగే నీరు తినే ఆహారం అన్నారు. పాతతరం అలవాట్ల వల్లే ఈ ఊరిలో చాలా మంది పెద్ద వయసు వారు కొంచెమైనాఆరోగ్గంగా కనపడుతున్నారన్నారు. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు కూడా ఆర్గానిక్ పంటలనే పండించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. బసవతారకం క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్‌ను తాను చెక్ చేశానన్నారు. క్యాన్సర్ ఉందా లేదా అనేది చెక్ చేసిన కొద్ది నిమిషాలలోనే తెలిసిపోతుందన్నారు. ఒకవేళ ఏమైనా క్యాన్సర్ సూచనలు ఉంటే వెంటనే హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ కింద ట్రీట్మెంట్ ఇప్పిస్తారన్నారు. ఈ క్యాన్సర్ స్క్రానింగ్ ముఖ్యంగా మహిళలు 30 సంవత్సరాలు దాటిన వారు చెక్ చేపించుకోవాలన్నారు. వచ్చే తరాల వారికి ఈ క్యాన్సర్ జబ్బు లేకుండా చూసుకోవాడానికి ఏమి చేయాలనేది కూడా తాను ఆలోచిస్తున్నానన్నారు. కచ్చితంగా ఈ క్యాన్సర్ నిర్మూలనకు పోరాడుతానని చెప్పారు.

# కేజ్రీవాల్ విచారణకు ఈడీకి ఎల్జీ అనుమతి

## - ఢిల్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ మద్యం కేసులో మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవాల్‌ను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌డీ) వీకే సక్సేనా అనుమతులు మంజూరు చేశారు. ఈ మేరకు ఎల్జీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

మనీ లాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఈ నెల 5న లెఫ్టినెంట్ జనరల్‌ను ఈడీ అధికారులు కోరారు. మనీలాండరింగ్‌కు సంబంధించి ప్రజాప్రతినిధులను విచారించాలంటే ముందస్తు అనుమతులు తప్పనిసరి. ఈడీ కోరిక మేరకు లెఫ్టినెంట్ జనరల్ అనుమతి ఇచ్చేశారు. ఇక ఈడీ తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. కాగా ఈ కేసులో తనపై విచారణ ప్రక్రియను నిలిపివేయాలని కేజ్రీవాల్ అభ్యర్థనను ఇటీవల హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి కొన్ని నెలలు తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

# విద్యార్థుల్లో బంగ్లాదేశ్ పిల్లలు ఉన్నారా..?

## - వివరాలు తెలియజేయండి
## - ఢిల్లీ పాఠశాలలకు మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు



ఢిల్లీ: పాఠశాలల్లో బంగ్లాదేశ్‌కు చెందిన పిల్లలుంటే.. తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక పాఠశాలలకు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) సర్క్యులర్ జారీ చేసింది. పాఠశాలల్లో చదువుతున్న అక్రమ వలసదారుల పిల్లలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. వారికి జనన ధ్రువీకరణ పత్రాలు జారీ కాలేదనే విషయం నిర్ధారించుకోవాలని సూచించింది. ఢిల్లీలో నివసిస్తున్న అక్రమ వలసదారులను గుర్తించాలని ఇదివరకే లెఫ్టినెంట్ జనరల్ కార్యాలయం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో అధికార ఆప్, బీజేపీ మధ్య వలసదారుల అంశం కీలకం కానుంది.

ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని అన్ని మున్సిపల్ జోన్లను కార్పొరేషన్ ఇప్పటికే ఆదేశించింది. డిసెంబరు 31లోగా ఎంసీడీ డిప్యూటీ కమిషనర్‌కు యాక్షన్ టేకెన్ రిపోర్టును సమర్పించాలని కూడా ఆదేశించింది.

తాజాగా పాఠశాలల్లో అక్రమ వలసదారుల పిల్లలను గుర్తించాలని ఎంసీడీ ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇస్తున్నప్పుడే అక్రమ వలసదారులను గుర్తించడానికి విద్యా శాఖ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వారి పిల్లలను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ ఆదేశించారు.

ఈ ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ స్పందిస్తూ అక్రమ వలసదారుల పేరుతో పూర్వాంచల్ నుంచి వలస వచ్చిన ప్రజలను ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అవమానపరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేవారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఒకడుగు ముందుకు వేసి వారిని రోహింగ్యా, బంగ్లాదేశీ చొరబాటుదారుల జాబితాలో చేర్చారని మండిపడ్డారు. అక్రమ వలసదారుల వంకతో ఉత్తరప్రదేశ్, బీహార్ నుంచి వలస వచ్చిన పేదలను అగౌరవపరచాలని, వారి నివాసాలు, దుకాణాలను కూల్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్వాంచలీలు తూర్పు ఉత్తర ప్రదేశ్, బీహార్ నుంచి ఢిల్లీకి వలస వచ్చారు. అక్కడి ఓటర్లలో దాదాపు 42 శాతం వారే ఉన్నారు. బురారీ, లక్ష్మీ నగర్, ద్వారక వంటి కీలక ప్రాంతాలతో సహా దిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో వీరి ప్రభావం అధికంగా ఉంది.

# ఎంవీఏకు శివసేన (యూబీటీ) షాక్?

## - ముంబయి నగరపాలక ఎన్నికల్లో ఒంటరి పోరుకే మొగ్గు



ముంబయి: మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో చిచ్చు రగులుతోంది. ఈ మేరకు కూటమిలో కీలక భాగస్వామి శివసేన (యూబీటీ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర రాజధాని ముంబయి నగరపాలక ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీ చేసే అవకాశం ఉందని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ రౌత్ తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్)లతో పొత్తు పెట్టుకునేది లేదని పరోక్షంగా చెప్పారు. దీనిపై త్వరలో తమ పార్టీ నిర్ణయం అధికారికంగా ప్రకటిస్తుందన్నారు.

ముంబయి పురపాలక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలంటూ శివసేన (యూబీటీ) కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ అధినేత ఉద్ధవ్ థాక్రే వారితో త్వరలో సమావేశం కానున్నారు. అనంతరం తుది నిర్ణయాన్ని వెల్లడిస్తాం. అయితే.. దీన్నిబట్టి మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) విచ్ఛిన్నమైనట్లు అర్థం చేసుకోవద్దు. గతంలో మేము బీజేపీతో కలిసి ఉన్న సమయంలోనూ ఒంటరిగా పోటీ చేసిన సందర్భాలూ ఉన్నాయని సంజయ్‌రౌత్ గుర్తు చేశారు.

కాగా.. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి మెరుగైన పనితీరు కనబరిచినప్పటికీ ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవీఏకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలుండగా.. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 230 సీట్లతో భారీ విజయం సాధించింది. మరోవైపు, ప్రతిపక్ష స్థానంలో ఉన్న ఎంవీఏ 48 సీట్లకే పరిమితమైంది. అయితే.. ఈ ఘోర పరాజయానికి కాంగ్రెస్ అతివిశ్వాసమే కారణమంటూ ఉద్ధవ్ థాక్రే పార్టీ నిందించింది.

సీట్ల పంపకాల చర్చల సమయంలో ఆ పార్టీ వైఖరి మమ్మల్ని ఎంతో బాధించిందని.. ఉద్ధవ్ థాక్రేను ముందుగానే సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే ఫలితాలు వేరుగా ఉండేవని పేర్కొంది. ఈక్రమంలోనే సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీన్ని బట్టి వచ్చే ఏడాది జరగనున్న నగరపాలక ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్పీ) తో శివసేన (యూబీటీ) పొత్తు కుదుర్చుకునే అవకాశం లేనట్లు తెలుస్తోంది.



# భూమ్మీద నూకలు ఉంటే...!

## - ఎనిమిది సార్లు పల్టీకొట్టిన కారు
## - ప్రాణాలతో బయటపడ్డ ఐదుగురు ప్రయాణికులు

బికనీర్: భూమి మీద నూకలు ఉంటే ఎంతటి ప్రమాదం నుంచైనా తప్పించుకోవచ్చు. రాజస్థాన్‌లో చోటుచేసుకున్న ఓ ఘటన చూస్తే ఇది నిజమే అని నమ్మక తప్పదు. ప్రమాదంలో చావు అంచుల వరకు వెళ్లిన ఓ ఐదుగురు అదృష్టవశాత్తూ క్షేమంగా బయటపడ్డారు. వారు ప్రయాణిస్తున్న కారు ఏకంగా 8 సార్లు పల్టీలు కొట్టినా.. వారికి చిన్న గాయం కూడా కాలేదు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రాజస్థాన్లోని నాగౌర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రాంతానికి చెందిన ఓ ఐదుగురు వ్యక్తులు కారులో బికనీర్ బయలుదేరారు. మార్గమధ్యంలో రోడ్డులోని ఓ మలుపు వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పింది. సెకన్ల వ్యవధిలోనే కనీసం ఎనిమిది సార్లు పల్టీలు కొట్టి ఓ కారు షోరూమ్ గేటుపై బోల్తాపడింది. భయానకంగా జరిగిన ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. కారు పల్టీలు కొడుతున్న సమయంలో అందులోని ప్రయాణికులు బయటకు దూకేశారు.

# హుండీలో జారిపడ్డ ఐ ఫోన్ దేవుడి ఖాతాలోకే..!

## - తిరిగిచ్చేందుకు ఆలయ అధికారుల తిరస్కృతి

చెన్నై: తమిళనాడులోని ఓ ఆలయంలో అనూహ్యమైన ఘటన చోటుచేసుకుంది. దేవుడి దర్శనానికి వెళ్లిన ఓ వ్యక్తి హుండీలో డబ్బులు వేస్తుండగా అతడి ఐ ఫోన్ జారి అందులో పడింది. అయితే హుండీలో పడిన ఏ వస్తువైనా దేవుడి ఖాతాలోకే వెళ్తుందని..దానిని తిరిగి ఇవ్వబోమని అధికారులు తేల్చి చెప్పడంతో అతడు కంగు తినాల్సి వచ్చింది. తమిళనాడులోని వినయగపురానికి చెందిన దినేష్ అనే వ్యక్తి తిరుపోరూరులోని కందస్వామి ఆలయానికి వెళ్లారు. దేవుడి హుండీలో డబ్బులు వేస్తుండగా అతడి జేబులో ఉన్న ఐ ఫోన్ అనుకోకుండా హుండీలో పడిపోయింది. ఈ విషయాన్ని అతడు గుడి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి తన ఫోన్ ఇప్పించమని కోరారు. అయితే ఫోన్ హుండీలో పడింది కాబట్టి ఇప్పుడు అది ఆలయ ఆస్తి కిందికి వస్తుందని పేర్కొంటూ అధికారులు అతడి అభ్యర్థనను సున్నితంగా తిరస్కరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఫోన్‌ను తిరిగి ఇచ్చేది లేదని, డేటా మాత్రం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. దీంతో అతడు ఏమీ చేయలేక తిరిగి వెళ్లి.. హిందూ రిలీజియస్ అండ్ ఛారిటబుల్ ఎండోమెంట్ (హెచ్ఆర్ అండ్ సీఈ) అధికారులకు, స్థానిక మంత్రి శేఖర్ బాబుకు ఫిర్యాదు చేశారు. కాగా హుండీలో జమచేసిన వస్తువు దేవుడి ఖాతాలోకి వెళ్తుందని, తిరిగి ఇచ్చేందుకు నిబంధనలు అంగీకరించవని మంత్రి కూడా తేల్చిచెప్పడం గమనార్హం

# మోదీ హయాంలో ఈశాన్యంతో శాంతి

## - నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ ప్లీనరీలో అమిత్ షా

అగర్తల: ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో దేశంలో ఉగ్రదాడులు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ పదేళ్లలో ఈశాన్య భారతంలో దాదాపు 9వేల మంది సాయుధ మిలిటెంట్లు లొంగిపోయారని తెలిపారు. అగర్తలలో జరిగిన నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ (ఎన్ఈసీ) 72వ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ 20 శాంతి ఒప్పందాల ద్వారా ఈశాన్య భారతంలో ప్రధాని శాంతి నెలకొల్పారని.. రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేశారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈశాన్య భారత్‌లో రైలు అనుసంధానత కోసం రూ.81 వేల కోట్లు, రోడ్ల నిర్మాణానికి రూ.41 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు.

అంతే కాకుండా ఈ రాష్ట్రాల్లో సేంద్రియ సాగుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. దీనికోసం ఇప్పటికే నేషనల్ ఆర్గానిక్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఓసీఎల్)ను ఏర్పాటు చేసిందన్నారు. సేంద్రీయ. ఉత్పత్తుల ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతి కోసం ఎన్ఓసీఎల్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవాలని ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులను అమిత్ షా అభ్యర్థించారు. గత నాలుగు దశాబ్దాలుగా ఇక్కడి పోలీసులు వేర్పాటువాదులతో పోరాడారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో వారి దాడులు తగ్గాయి కాబట్టి.. ఇకపై ప్రజలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు యంత్రాంగం తీరులో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని హోంమంత్రి పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ లు నమోదు చేసిన మూడేళ్లలోపు బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని షా సూచించారు.